ప్రజాశక్తి

గురువారం 23 అక్టోబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కదలిక లేని యుజిడి పనులు

ఆరున్నరేళ్లుగా నిలిచినా స్పందన శూన్యం - పెరిగిన అంచనాలతో రూ.1200 కోట్లు అవసరం?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఆరున్నరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రెయినేజి నిర్మాణ పథకం (యుజిడి) పునర్ నిర్మాణ పనులను ఎప్పుడు చేపడతారనేది అధికారులకూ స్పష్టమైన సమాచారం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్నతాధికారులు సమీక్షించి ఈ పనులను సిఆర్‌డిఎకు అప్పగించాలని నిర్ణయించారు. సిఆర్‌డిఎ ప్రస్తుతం రాజధానిలో దాదాపు రూ.90 వేల కోట్లతో పనులు చేపట్టడంతో తలమునకలై ఉండటంతో యూజిడి పనులను చేపట్టేందుకు సుముఖత చూపలేదని తెలిసింది. రాజధాని నిర్మాణ పనులకే అనేక ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లో చిన్న పనులను చేపట్టేందుకు సిఆర్‌డిఎ ఇంత వరకు ఎటువంటి స్పష్టతా ఇవ్వలేకపోతోంది. దీంతో ఈపనులు ఎప్పుడు చేపడతారు? ఎప్పటికి పూర్తవుతాయన్నదీ అయోమయంగానే ఉంది.

గతంలో ప్రజారోగ్య శాఖాధికారుల పర్యవేక్షణలో షాపోర్‌జి పల్లోంజి సంస్థ ఈ పనులను చేపట్టింది. 2017 నుంచి 2019 వరకు పనులు జరిగినా 2019లో వైసిపి అధికారంలోకి రాగానే నిలిపివేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం ఈ పనులన్నీ నిలిపివేయగా డ్రెయినేజి వ్యవస్థ సరిగా లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. చిన్నపాటి వర్షాలకే నగరంలోని పలు ప్రాంతాలు తటాకాలుగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పనులను పునరుద్ధరణకు నిధుల కొరతను సాకుగా చూపారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్షించి ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించారు. సిఆర్‌డిఎకు అప్పగించాలని సిఎం సూచించినా వారు కూడా ఈ పనులు చేసేందుకు ఇంత వరకు డిపిఆర్ తయారు చేయకపోవడంతో మళ్లీ ప్రత్యామ్నాయ మార్గాలు చూడాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి చంద్రశేఖర్‌పై పడింది.

2016లో రూ.930 కోట్ల అంచనాలతో భూగర్భ డ్రెయినేజి పనులు చేపట్టగా ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.540 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.310 కోట్లు, కార్పొరేషన్ వాటా రూ.80 కోట్లుగా నిర్ణయించారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులతో పనులు 50 శాతం వరకు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో ఈ పనులు పూర్తి కాలేదు. పనులను పునరుద్ధరించాలంటే మళ్లీ అంచనాలు వేయాల్సి ఉంది. ఇప్పటికే పనులు పూర్తయిన ప్రాంతాల్లో డ్రెయినేజి కనెక్షన్లు ఇంటింటికి ఇవ్వడం ద్వారా ప్రాథమికంగా ఒక ట్రయల్ రన్ నిర్వహించి ఏమైనా లీకేజీలుంటే ఆయా ప్రాంతాల్లో సంబంధిత మరమ్మతులు చేయాలని కూడా ఉన్నతాధికారులు నిర్ణయించినా ఈ పనులూ జరగ లేదు. పెండింగ్‌లో ఉన్న 50 శాతం పనులు పూర్తి చేయడానికి మరో రూ.1200 కోట్లు అదనంగా ఖర్చు అవుతాయని అంచనా వేశారు. మొత్తంగా ఈ ప్రాజెక్టు వ్యయం 50 శాతం అదనంగా ఖర్చయ్యేలా ఉంది. అయితే సిఆర్‌డిఎ కూడా ఇంత పెద్దమొత్తంలో నిధులు కేటాయించేందుకు ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ పనుల పునరుద్ధరణపై నీలినీడలు అలముకున్నాయి.

మహిళా కూలీలపై పిడుగు

పొన్నూరుకు చెందిన ఇద్దరు దుర్మరణం - మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పొన్నూరు

మృతురాలు మరియమ్మ (ఫైల్)

కలుపుతీత పనులకు వెళ్లిన ఇద్దరు మహిళా కూలీలు పిడుగుపాటుతో మృత్యువాత పడిన ఘటన పొన్నూరు శివారు ఇటికెంపాడు పొలాల్లో బుధవారం జరిగింది. పొన్నూరు పట్టణం 23వ వార్డుకు చెందిన వలపర్ల కమల అలియాస్ మరియమ్మ (45), షేక్ ముజాహిద (45), నీలం మాణిక్యమ్మ తోపాటు 10 మంది వరకు పొన్నూరు శివారులోని ఇటికెంపాడులో వరి పొలాల్లో కలుపుతీతకు వెళ్లారు. పని చేస్తుండగా మధ్యాహ్న సమయంలో వర్షం పడడంతో ముగ్గురూ చెట్టుకిందకు వెళ్లారు. ఉన్నట్టుండి పిడుగు పడటంతో మరియమ్మ, ముజాహిదా అక్కడికక్కడే మృతి చెందారు. మాణిక్యమ్మ తీవ్ర గాయాలవడంతో పొన్నూరులోని ప్రభుత్వాస్పత్రికిలో చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పొన్నూరు ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలు కమలమ్మ భర్త ఆరేళ్ల కిందటే చనిపోయాడు. కుమార్తె గుంటూరులో బీ ఫార్మసీ చదువుతుండగా, కుమారుడు పాలిటెక్నిక్ పూర్తి చేసి ఇటీవలే ప్రైవేటు ఉద్యోగంలో చేరాడు. మరో మృతురాలు ముజాహిద భర్త వ్యవసాయ కూలీకాగా కుమార్తెకు పెళ్లి చేశారు. కుమారుడు ఆర్మీలో పని చేస్తున్నాడు.

కూలీల మృతి ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్.. సబ్ కలెక్టర్, ఆర్‌డిఒతో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు తక్షణమే సహాయం అందించాలని, ప్రభుత్వ పరంగానూ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు సిఎం సహాయనిధి నుండి సాయం అందించాలని, క్షతగాత్రురాలికి మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా నాయకులు డి.లక్ష్మీనారాయణ, పొన్నూరు కార్యదర్శి ప్రభుదాసు ఒక ప్రకటనలో కోరారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. పిడుగుపాటుకు గురై పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలంలో ఒకరు, దాచేపల్లి మండలంలో ఒకరు మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే.

మార్కు లెక్కడ.. ఆచార్య..!

8పే

రూ.40 లక్షల భూమి.. రూ.8 లక్షల పరిహారం

- రైల్వే అవసరాల కోసం సేకరణకు సిద్ధమైన అధికారులు
- గ్రామ సభలు నిర్వహించకుండానే అంగీకార పత్రాలు తీసుకునేందుకు రాక
- కౌలురైతు సంఘం ప్రశ్నించడంతో వెనక్కు..

అంగీకార పత్రాలు తీసుకోవడానికి వచ్చిన రైల్వే అధికారులతో మాట్లాడుతున్న బొట్ల రామకృష్ణ

ప్రజాశక్తి-మేడికొండూరు

గుంటూరు నుండి నడికుడి మీదగా సికింద్రాబాద్ రైలు మార్గంలో మందపాడు, విశదల, సిరిపురం గ్రామాల్లోని 35 ఎకరాలతోపాటు, గ్రామస్తులు నివాసం ఉండే 200 నివాసాలను ఖాళీ స్థలాలుగా తీసుకోవడానికి రైల్వే అధికారులు నిర్ణయించారు. ఇందుకుగాను బాధితుల నుండి అంగీకార పత్రాలు తీసుకునేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పలువురు బాధితులు సైతం పత్రాలతో అక్కడికి చేరుకున్నారు. అయితే ఇది తెలిసిన కౌలురైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ అక్కడికెళ్లి అధికారులను నిలదీశారు. భూములు సేకరించాలంటే నిబంధనల ప్రకారం తొలుత ఆయా గ్రామాల్లో ప్రజలకు సమాచారం ఇచ్చి గ్రామసభ ఏర్పాటు చేయాలని, వారికి విషయాలను వివరించిన తర్వాత పరిహారం ఎంతిస్తారో చెప్పాలని, ఆ తర్వాతే అంగీకార పల్రతాలు తీసుకోవాలని అన్నారు. ఇవేమీ చేయకుండానే పత్రాలు ఎలా తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఇవన్నీ భూసేకరణ చట్టం-2013 నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఎకరాకు రూ.8 లక్షల చొప్పున పరిహారం ఇస్తామన్నారని కొందరు బాధితులు చెప్పగా దీనిపైనా అధికారులను రామకృష్ణ నిలదీశారు. అధికారులు ప్రతిపాదించిన ప్రాంతాల్లో ఎకరా రూ.40 లక్షల

▶ 2లో

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూముల్ని గుర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : ఆక్రమణలలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నంబర్లవారీగా ఆక్రమణలు గుర్తించి, వాటి జాబితా రూపొందించాలని, రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. కోర్టు కేసులున్న స్థలాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల పట్ల స్పష్టమైన విచారణ చేపట్టాలని, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాల్సిన అంశాలను సైతం సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. మ్యుటేషన్‌లో ఎటువంటి ఫిర్యాదులూ ఉండరాదని, నిర్దేశిత విధానంలో నోటీసులు జారీ చేసి, పక్కాగా విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణ సమాచారం కూడా ముందస్తుగా ఇవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రానున్న ధాన్యం సేకరణలో పూర్తి సహకారం అందించాలని, ఎరువుల పంపిణీని పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో డిఆర్‌ఒ ఎన్.ఎస్.కె.ఖాజా వలి, ఆర్‌డిఒ శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, విజయలక్ష్మి, తహశీల్దార్లు పాల్గొన్నారు.

డిసెంబర్ నాటికి పది స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు ప్రతి ఏటా అందచేస్తున్న స్టడీ మెటీరియల్‌ను ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందించటానికి చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా తెలిపారు. బుధవారం జెడ్పీలోని ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. గతేడాది ఎంత మందికి పంపిణీ చేశారు..ఈ ఏడాది ఎంత మందికి పంపిణీ చేస్తున్నారు.. తదితర వివరాలు అడిగారు పుస్తకంలో పొందుపర్చాల్సిన అంశాలను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల నుండి సేకరించి అక్టోబర్ ఆఖరులోగా అందిస్తే ముద్రించి డిసెంబర్ నాటికి పాఠశాలలకు అందచేస్తామని చెప్పారు. పాఠశాలల్లో న్యూట్రిషన్ వసతులు, సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. గతేడాది జెడ్పీ నుండి అందచేసిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని ఆమె తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా స్టడీ మెటీరియల్ ఇవ్వాలని కోరినట్టు చెప్పారు. పల్నాడు జిల్లాకు చెందిన విద్యార్థిని రాష్ట్రంలో అత్యధికంగా 598 మార్కులు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు, గుంటూరు డిఈఓ సి.వి.రేణుక, బాపట్ల, పల్నాడు జిల్లాల విద్యాశాఖ అధికారులు ఆవుల తిరుమలరావు, కె.ప్రభాకర్‌రావు, కృష్ణనాయక్ పాల్గొన్నారు.

కొలకలూరు పంచాయతీలో గోల్‌మాల్

- డయేరియా సమయంలో బిల్లులు డ్రా చేశారు...
- భోజనం, తాగునీరు సరఫరా చేసిన మాకు చెల్లించలేదని బాధితుల ఏకరువు
- ప్రభుత్వం న్యాయం చేయాలని వేడుకోలు

2లో

బి. ఆర్క్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో బి. ఆర్క్ కోర్సు 1/5 మొదటి సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షల ఫలితాలను సిఇ అలపాటి శివప్రసాదరావు బుధవారం విడుదల చేశారు. 5గురికి 5మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల్లో 38మందికి 34 మంది పాస్ అయ్యారు. ఎంబిఏ కోర్సు రెండవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల్లో 754మంది పరీక్షలు రాయగా వారిలో 610 ఉత్తీర్ణత సాధించారు. రీ వాల్యుయేషన్కు నవంబరు 3లోగా ఒక్కో పేపర్కు రూ.2070 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నానో టెక్నాలజీ ఫలితాలు

యంఎస్సీ నానో టెక్నాలజీ కోర్సు 1/5 రెండవ సెమిస్టర్కు జూలైలో జరిగిన పరీక్షల్లో 5గురికి ఒకరు ఉత్తీర్ణత సాధించారు.

ఫార్మా.డి, యంయిడి రీవాల్యుయేషన్ ఫలితాలు

వర్సిటీ పరిధిలో ఫార్మా-డి కోర్సు 2,3,4,5 సంవత్సరాల రీవాల్యుయేషన్ ఫలితాలను సిఇ విడుదల చేశారు. అలాగే యంయిడి కోర్సు 4వ సెమిస్టర్ రీ వాల్యుయేషన్ ఫలితాలను కూడా ఆయన విడుదల చేశారు.

తల్లి పుట్టింటికెళ్లిందని కుమారుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - తెనాలి : తల్లిదండ్రులు ఘర్షణ పడిన సందర్భంలో తల్లి పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురైన కుమారుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కంచర్లపాలెం గ్రామానికి చెందిన పందిపాటి రాజా, అతని భార్య శ్యామల నెల రోజుల క్రితం ఘర్షణ పడ్డారు. శ్యామల తన పుట్టింటికి వెళ్లి తిరిగి ఇంటికి రావడంలేదు. తల్లి తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురైన కుమారుడు ప్రిన్స్ (19) బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకున్నాడు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మతదేహాన్ని తెనాలి వైద్యశాలకు తరలించారు. రూరల్ ఎస్ఐ-2 శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఇంటర్ చదివి గ్రామంలోని వాటర్ ప్లాంట్‌లో పని చేస్తున్నాడు.

పెళ్లి పేరిట మోసం చేసిన వ్యక్తి పై కేసు

ప్రజాశక్తి - తెనాలి : పెళ్లి పేరిట మహిళను మోసం చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఉమా లక్ష్మి మొదటి భర్త నుండి విడాకులు తీసుకుని, కొద్ది కాలం క్రితం రెండో వివాహం చేసుకున్నారు. అతను కూడా మృతి చెందగా తన ఇద్దరు పిల్లలతో కలసి తల్లి వద్ద ఉంటున్నారు. మార్కెట్‌లో చేపల వ్యాపారం చేస్తున్నారు. అక్కడ కంచర్ల షేతు వంశీ పరిచయమయ్యాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పి రెండేళ్లు సహజీవనం చేసి వదిలి వెళ్లిపోయాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా టూ టౌన్ పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు.

రూ.40 లక్షల భూమి.. రూ.8 లక్షల పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

వరకు మార్కెట్ ధర ఉంటుందని, అలాంటప్పుడు రూ.8 లక్షలతో సరిపెట్టాలని చూడ్డం అన్యాయమని అన్నారు. చట్ట ప్రకారం ఉన్న నిబంధనలన్నీ బాధితులకు గ్రామ సభల ద్వారా వివరించాలని, న్యాయమైన పరిహారాన్ని నిర్ణయించాలని, ఆ తర్వాతే అంగీకార పత్రాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నీ విన్న బాధితులు తాము తెచ్చిన అంగీకార పత్రాలను సైతం అధికారులకు ఇవ్వకుండా వెనుదీయడంతో అధికారులు కూడా... ఈ విషయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పి అక్కడి నుండి వెళ్లిపోయారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల : చింతలపూడి గ్రామ సమీపంలో తెనాలి మంగళగిరి రహదారిపై బుధవారం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలయ్యాయి. 108లో తెనాలి ప్రభుత్వాలు వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు ప్రయాణిస్తున్న వాహనం రిజిస్ట్రేషన్ పరిశీలించగా ఎ.కిషోర్, ఉడ కాలనీ పాయకాపురం విజయవాడ అనే అడ్రస్‌పై రిజిస్ట్రేషన్ చేయబడి ఉంది.

కొలకలూరు పంచాయతీలో గోల్‌మాల్

- **డయేరియా సమయంలో బిల్లులు డ్రా చేశారు...**
- **భోజనం, తాగునీరు సరఫరా చేసిన మాకు చెల్లించలేదని బాధితుల ఏకరువు**
- **ప్రభుత్వం న్యాయం చేయాలని వేడుకోలు**

మాట్లాడుతున్న బాధితులు

ప్రజాశక్తి - తెనాలి

గ్రామంలో డయేరియా సోకిన సమయంలో ఊరి ఆపదగా భావించాం. గ్రామపంచాయతీ అధికారులకు సహకరించాం. పంచాయతీ అధికారుల కోరిక మేరకు భోజనం, తాగునీరు.. ఇలా అవసరమైన అన్నింటిని సరఫరా చేసాం. కానీ దానికి సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించలేదు. సర్పంచ్, ఆమెకు బినామీలుగా వ్యవహరించే మరికొందరు బిల్లులు డ్రా చేసి మింగేశారు. నాలుగేళ్లుగా ఎదురు చూస్తున్నాం. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదు... అని కొలకలూరులోని పురవేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో బాధితులు ధ్వజమెత్తారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

మండలంలోని కొలకలూరు మేజర్ పంచాయితీ. గ్రామంలో 2022 జూన్లో తాగునీరు కలుషితమై, డయేరియాసోకి పదో తరగతి బాలిక మృతి చెందగా దాదాపు 200 మంది ఎస్సీ కాలనీ నుంచి బాధితులు ఆసుపత్రిపాలయ్యారు. ఆ సమయంలో జిల్లా యంత్రాంగమంతా గ్రామంలో మకాం వేసింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు నెలకు పైగా శ్రమించారు. ఎస్సీ కాలనీ మొత్తానికి కుళాయిల ద్వారా తాగునీరు నిలిపివేసి ప్రత్యేకంగా టాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. పంచాయతీలో పారిశుధ్య నిర్వహణకు పనిచేసిన అదనపు కార్మికులు, పరిస్థితిని సమీక్షించేందుకు వచ్చిన అధికారులు, వైద్య శిబిరం నిర్వహించేందుకు మకాం వేసిన వైద్య సిబ్బందికి గ్రామంలో ఓ కేటరింగ్ యాజమాన్యం నుంచి భోజనం సమకూర్చారు. వీటితోపాటు ఇతర సరఫరాదార్లకు పంచాయితీ నుంచి బిల్లులు అరకొరగానే చెల్లించారు. నాలుగేళ్లయినా రూ.లక్షల్లో బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా పంచాయతీలో అత్యవసర పరిస్థితులు, రాజకీయ కోణాల్లో సిబ్బంది నియామకం, వారి జీతాల చెల్లింపు తదితర అంశాల్లోనూ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి, ఆమెకు బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న గుంటూరు కృష్ణమోహన్ నిధులను డ్రా చేసి కూడా తమకు చెల్లించలేదనే ఆరోపణలున్నాయి. అంతేకాకుండా డయేరియా పరిస్థితుల అనంతరం పంచాయతీలో పెద్ద ఎత్తున నిధులు గోల్మాల్ అయ్యాయనే కారణంగా అప్పట్లో అధికారులు సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయగా ఆమె కోర్టును ఆశ్రయించి తిరిగి చెక్ పవర్ పొందారు. అయితే ఆ సమయంలో పనిచేసిన కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు పడింది. నిధుల గోల్‌మాల్‌పై విచారణలు కొనసాగుతున్నాయి. అప్పటినుంచి పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శులుగా 10 మంది వ్యవహరించారు. నియోజకవర్గంలోనే పెద్ద గ్రామపంచాయతీ అయినా శాశ్వత ప్రాతిపదికన కార్యదర్శిని నియమించలేదు.

ఓచర్లపై సంతకాలు పెట్టించుకున్నా...

ఎస్.నళిని, క్యాటరింగ్ నిర్వాహకురాలు.

పంచాయతీలో డయేరియా సోకిన సమయంలో గుంటూరు కృష్ణమోహన్ కోరిన మీదట రోజువారి చెప్పిన లెక్క మేరకు భోజనాన్ని సమకూర్చాను. రూ.2.14 లక్షలు రావాల్సి ఉండగా, దశల వారీగా రూ.1.50 లక్షలే చెల్లించారు. ఓచర్ల మీద సంతకాలు పెట్టించుకున్నారు. బకాయి చెల్లించలేదు.

నీటి సరఫరాకు రూ.5 లక్షల పైగా రావాలి

ఏపూరి వీర వెంకట సత్యనారాయణ, కొలకలూరు.

అప్పటి సెక్రటరీ, కృష్ణమోహన్ కోరిన మీదట 3357 ట్యాంకర్ల నీటిని సరఫరా చేశాను. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రూ.6.47 లక్షలు చెల్లించాలి. కానీ దశలవారీగా రూ.1.30 లక్షలే చెల్లించారు. పంచాయతీలో నిధులు డ్రా చేసి కూడా మాకు చెల్లించలేదు.

నాలుగేళ్లగా ఉచితంగా చాకిరి చేస్తున్నా

రావూరి రత్నరాణి, లైబ్రరీ అసిస్టెంట్.

2004 నుంచి ఎస్సీ కాలనీ గ్రంథాలయంలో లైబ్రరీ కేర్ టేకర్‌గా పని చేస్తున్నాను. అప్పట్లో కేవలం రూ.800 జీతానికి ఒప్పుకొని పనిచేస్తున్నా. నా జీతం రూ.6 వేలకు చేరిన సమయంలో సర్పంచిగా చొప్పర ప్రీతి వచ్చారు. జీతాన్ని రూ.10 వేలకు పెంచుతానని, రూ.6 వేలు తనకు చెల్లించి, రూ.4 వేలు ఆమె తీసుకుంటానని చెప్పారు. దానికి అంగీకరించలేదని నన్ను తొలగిస్తున్నట్లు చెప్పి, నాలుగేళ్లుగా జీతం ఇవ్వడం లేదు. ఇప్పటికీ నేను నా విధులను నిర్వహిస్తూనే ఉన్నా.

బిల్లులిస్తే పరిశీలిస్తా

వైవిడి ప్రసాద్, సెక్రటరీ (ఎఫ్ఎసి).

గతంలో పంచాయతీపై వచ్చిన ఆరోపణలను డిఎల్‌డిఒ ఒకసారి, డిఎల్‌పిఒ రెండుసార్లు విచారణ చేశారు. పంచాయితీకి సంబంధించి ఇంకా కొన్ని వివాదాలు లోకాయుక్తలో కొనసాగుతూనే ఉన్నాయి. డయేరియా సమయంలో పనిచేసిన కార్యదర్శి బదిలీ అయ్యారు. తదుపరి సస్పెండ్ అయ్యారు. తిరిగి ఇన్‌ఛార్జి కార్యదర్శిగా విధులు నిర్వహించారు కూడా. అయితే డయేరియా సమయంలో బిల్లుల చెల్లింపుపై బాధితులు వారి వద్ద ఉన్న బిల్లులు ఇస్తే, వాటిని పరిశీలిస్తాం. ప్రమోషన్లు, బదిలీల్లో భాగంగా 10 రోజుల్లో కార్యదర్శిని నియమించే అవకాశం ఉంది.

సత్కారం అందుకుంటున్న ఎమ్మెల్యే మాధవి

ఘనంగా శ్రీ భ్రమర టౌన్ షిప్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు శ్రీ భ్రమరా టౌన్‌షిప్స్ 10వ వార్షికోత్సవ వేడుకలు ఆటోనగర్‌లోని ఏఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ భ్రమరా సంస్థ విజయానికి నాణ్యత పట్ల నిబద్ధతే మూలాధారమని ఎమ్మెల్యే కొనియాడారు. భ్రమరా అంటే క్వాలిటీ ఓవర్ క్వాంటిటీ అనే నమ్మకం ఉందన్నారు. సంస్థ అధినేత గల్లా రామచంద్రరావు విజయం వెనుక టీమ్ వర్కు కారణం అన్నారు. ఎంత ఎదిగినా కూడా ఒదిగి ఉండడం భ్రమరా విలువని, ఏదైనా లోపం ఉంటే దాన్ని అంగీకరించి వెంటనే సరిదిద్దుకునే వ్యక్తి రామచంద్ర అని అన్నారు. శ్రీ భ్రమర టౌన్ షిప్ అధినేత రామచంద్ర రావుకు, సంస్థ వెనుక ఉన్న మొత్తం బృందానికి అభినందనలు తెలిపారు.

కందుకూరు ఘటనలో బాధితులకు తిరుమలశెట్టి కొండలరావు పరామర్శ

ప్రజాశక్తి - మంగళగిరి: కందుకూరు తాలూకా గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో జరిగిన దారుణ ఘటనలో తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు మృతి చెందారు. దరులు పవన్ భార్గవ్ తీవ్రంగా గాయపడి ప్రమాదం నుంచి బయటపడిన బాధితులను గుంటూరులోని ప్రైవేట్ హాస్పిటల్‌లో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కాపు సంఘాల నాయకులు బుధవారం పరామ ర్శించారు. వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. జై కాపు సేన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి కొండల రావు మాట్లాడుతూ తాజా ఘటనతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకునే విషయంలో తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాయకులు మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ తరహా ఘటనలో పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసరి రాము, ఆమంచి సాములు, చలమలశెట్టి రమేష్, బుల్లెట్ ధర్మారావు పాల్గొన్నారు.

బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు : బ్రైట్‌హరిజాన్స్ ఫౌండేషన్ (బిహెచ్ఎఫ్)ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పట్టాభిపురంలోని అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ ఘర్, షాదీఖానాలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. 39 కంపెనీల్లో ఉద్యోగాలకు రాష్ట్రం నలుమూలల నుండి 1,800 మందికి పైగా అభ్యర్థులు హాజరైనట్లు సంస్థ ఛైర్మన్ ఎంకెఎస్ మొహియుద్దీన్ తెలిపారు. షార్ప్ ఇండియా సహకారంతో నిర్వహించిన మేళా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించటం ద్వారా ఆర్థిక సాధికారత సాధించటం తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహ్మద్ అహ్మద్‌షరీఫ్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ మాట్లాడుతూ యువత అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో షార్ప్ ఇండియా సిఇఒ షేక్.బాలాజీ ప్రసంగించారు. ఈ జాబ్ మేళాలలో 640 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, మరో 389 మంది రెండో దశ ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని ఫౌండేషన్ ఛైర్మన్ తెలియజేశారు. విద్యార్థులు గుంటూరులోని నందివెలుగు రోడ్డులో ఉన్న బిహెచ్ఎఫ్ ఉచిత కెరీర్ గైడెన్స్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

దాడి కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి

బాలుడుపై దాడి చేస్తున్న నిందితులను కట్టడి చేయటానికి ప్రయత్నించిన కుటుంబపై దాడి చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ ఎస్ సాంబశివరావు బుధవారం వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీలో నివాసం ఉండే రెహమాన్ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 19న అతని నివాసం దగ్గరలో పదహారేళ్ల వయసున్న రాఘవపై షేక్ అబ్దుల్ రెహ మాన్ అలియాస్ హన్ను, అతని అనుచరులు దాడికి పాల్పడ్డారు. గమనించిన రెహమాన్ వారిని వారించాడు. ఆగ్రహించిన నిందితుడు రెహమాన్‌ను తీవ్ర పదజాలంతో దూషించాడు. అదే సమయంలో రెహమాన్ భార్య, పిల్లలు అక్కడికి చేరుకొని నింది తులకు ఎదురు తిరిగారు. అక్కడి నుంచి నిష్క్రమించిన నింది తులు రెహమాన్‌ను అంతమొందించాలన్న ఉద్దేశంతో నాంచా రయ్య, నీరజ్, ఆరిఫ్, నాగ, తిరుపతి, పురుషోత్తం, మరి కొంత మందిని వెంటపెట్టుకొని ఈనెల 20న రాత్రి రెహమాన్ ఇంటికి వచ్చారు. రెహమాన్‌పై బీర్ బాటిల్స్, కర్రలతో దాడి చేశారు. అడ్డుకున్న రెహమాన్ భార్య, కుటుంబసభ్యులపైనా దాడికి పాల్ప డ్డారు. చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. తీవ్రంగా గాయపడిన రెహమాన్‌ను ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు షేక్ అబ్దుల్ రెహమాన్ అలియాస్ హన్ను, గరిక నాంచారయ్య, షేక్ ఆరిఫ్, మువ్వ తిరుపతిని బుధవారం అరెస్టు చేశారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - పెదకాకాని

శ్రీ హర్ష చౌదరి

మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని వివిఐటి యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న మార్నేని శ్రీ హర్ష చౌదరి ఈ నెల 18 మధ్యాహ్నం 4గంటల సమయంలో హాస్టల్ నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదని మంగళగిరికి చెందిన విద్యార్థి తల్లి ప్రవీణ పెద కాకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అదృశ్యం కేసుగా నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు తెలియజేశారు. పైఫోటోలోని విద్యార్థి కనిపిస్తే పెదకాకాని పోలీసు వారిని సంప్రదించాలని ఎస్సై మీరజ్ తెలియజేశారు. పెదకాకాని పోలీస్ స్టేషన్ (సిఐ 8688831350, ఎస్ఐ 8688831352) ను సంప్రదించాలని తెలిపారు.

పిడుగుపడి గేదె మృతి

ప్రజాశక్తి - క్రోసూరు

మృతి చెందిన గేదె

పిడుగుపాటుకు గేదె మృతి చెందిన ఘటన క్రోసూరు మండలం ఉయ్యందన గ్రామంలో చోటు చేసుకుంది. బుధవారం భారీ వర్షంతో పాటు పలుచోట్ల పిడుగులు పడ్డాయి. ఉయ్యందన గ్రామంలో లేల సత్యనారాయణకు చెందిన పాడి గేదెపై పిడుగు పడటంతో మృతి చెందింది. దీని విలువ రూ.80 వేలు అని సత్యనారాయణ తెలిపారు. ఇంటి బిడ్డగా చూసుకునే గేదె కళ్ళ ముందు జీవచ్ఛవంలా పడి ఉండటం చూచి సత్యనారాయణ భోరున విలపిం చారు. కుటుంబానికి పోషణగా ఉన్న గేదె మృతి చెందటంతో ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు. పిడుగు ధాటికి గ్రామంలో పలువురి గృహాలలో ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి.

వాహనం ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని తిమ్మాపురం బైపాస్ రోడ్డు వద్ద బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందారు. మృతుడు బాపట్ల జిల్లా మార్టూరు మండలం జొన్నతాలి గ్రామానికి చెందిన శివరాత్రి హనుమంతరావు (62)గా పోలీసులు గుర్తించారు. సాంకేతికత ఆధారంగా ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించామని, మృతుని సోదరుడైన మురళికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

తూబాడులో కుక్కల స్వైరవిహారం

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని తుబాడు గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీటి దెబ్బకి ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. తుబాడు గ్రామానికి చెందిన అబ్దుల్ రహీం వ్యవ సాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయ పనులకు ఉపయోగిం చేందుకు రూ.లక్ష 20వేలు పెట్టి ఎద్దును కొనుగోలు చేశారు. బుధవారం కుక్కలు ఎద్దుపై మూకుమ్మడిగా దాడి చేసి చంపేశాయి. గతంలోనూ పలువురు వృద్ధులు, చిన్నారులను కుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటనలు ఉన్నాయి. అధికారులను కుక్కల సమస్య తీర్చాలని కోరినా పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా గ్రామ, పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలయంలో నగల అపహరణ

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని హనుమాన్ పాలెం గ్రామంలోని కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో పన్నాల జయరామ శర్మ రెండున్నరేళ్లుగా పూజారిగా పని చేస్తున్నారు. ఆయన పెనుముడి గ్రామం రేపల్లె మండలానికి చెందిన వారు. అయితే నాలుగు నెలలుగా జయరామశర్మ గుడికి రావడం లేదని తెలిసింది. మంగళవారం రాత్రి జయరామశర్మ తండ్రి చనిపోయారు. బుధవారం ఉదయం మృతదేహాన్ని స్వగ్రామం పెనుమూడికి తీసుకువెళ్లారు. జయరామశర్మ తండ్రి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు హనుమాన్ పాలెం కు రాకపోవడంతో ధర్మకర్త కొల్లి కోటి రెడ్డికి అనుమానం వచ్చింది. వెంటనే అమ్మవారి నగలు పరిశీలించారు. అందులో బంగారంతోచేసిన తాడు, రెండు సూత్రాలు, నల్లపూసలు గొలుసు మతకల గొలుసు, వడ్రణం, అరవంకి, రెండు గాజులు, బొట్టు బిళ్ళ, పాపిడి చైను, రెండు మాటీల స్థానంలో నకిలీ నగలు ఉన్నట్లు గుర్తించారు, ఈ ఆభరణాల విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని ధర్మకర్త కోటిరెడ్డి తెలిపారు. కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు తెనాలి రూరల్ సీఐ ఉమేష్ కొల్లిపర ఎస్సై కోటేశ్వరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉద్యోగం పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక గుండయ్యా తోటకి చెందిన ధూపాటి భులక్ష్మి బత్తుల శ్రీనివాస్, తెలంగాణకు చెందిన ఏ.శ్రీనివాసరావుకి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసం చేశాడు. ఈ కేసులో బత్తుల శ్రీనివాస్‌ను అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ పి. రమేష్ బుధవారం తెలిపారు. ముద్దాయి బత్తుల శ్రీనివాస్ తాను డిఎస్పీననీ, ఏ.శ్రీనివాస్ పిల్లలకు పోలీస్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బత్తుల శ్రీనివాస్ నుంచి రూ.30వేలు తీసుకున్నాడు. తర్వాత బంధువులు ద్వారా డబ్బులు కడితే పోలీసు ఉద్యోగాలు రావని తెలుసుకున్న శ్రీనివాస్‌పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ నెల 22వ తేదీన పట్టణంలో పోలిరెడ్డి పాలెం కొత్త హైవె బ్రిడ్జి వద్ద ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి పోలీసులు ధరించే టోపీ, లాఠీ, బ్యాడ్జీని మధ్యవర్తుల సమక్షంలో స్వాధీన పరచుకున్నామని సిఐ తెలిపారు. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు.

భార్య ఆత్మహత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : భార్యను అదనపు కట్నం కోసం వేధించి ఆమె మృతికి కారకుడైన ప్రకాశం జిల్లా పొదిలికి చెందిన చల్లా అనిల్ కుమార్‌కు జీవిత ఖైదు, రూ.20 వేలు జరిమానా విధిస్తూ నరసరావుపేట 13వ అదనపు జిల్లా అదనపు జిల్లా సెషన్స్ న్యాయాధి కారి డాక్టర్ నేతి సత్యశ్రీ బుధవారం తీర్పు ఇచ్చారు. నరసరావుపేట మండలంయక్కలవారిపాలేనికి చెందిన మచ్చగాని వేమలమ్మను ప్రకాశం జిల్లా పొదిలికి చెందిన చల్లా అనిల్ కుమార్ వివాహం చేసుకున్నారు. అదనపు కట్నం కోసం భార్యను వేధించడంతో ఆమె 2019లో గడ్డి మందు సేవిం చింది. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించినా అనంతరం ఆమె మృతి చెందారు. మృతురాలు తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టుచేసి కోర్టులో అభి యోగ పత్రం చేయగా విచారణలో నేరం రుజువైంది.

నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జికోర్టు
I.P NO. 22/2025

Between :
Bupathi Ramanjaneyulu ... వాది
V/s
1) తుమ్మా బాజిరెడ్డి
2) చేబ్రోలు రత్నరావు
3) పసుమర్తి చైతన్య
4) యాదగిరి గోపి
5) కొమ్మా శ్రీనివాస్
6) విప్పర్ల ఏడుకొండలు
7) కొల్లి శ్రీకాంత్ ... ప్రతివాదులు

పైనెంబర్ కేసులో వాదిపై శ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు I.P నెంబరు 22/2025 దాఖలు చేసియున్నారు, సదరు కేసు నోటీసు నిమిత్తం 27-10-2025నాటికి శ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు.

వాయిదాతేది :27-10-2025

ఇట్లు
M.P. Venakataswara Reddy
Advocate, Narasaraopet

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
OS No:135/ 2021

Between:
M/s.Balaji General Merchants ,Rep .by its Managing Partner Vintha Sridevi....Plaintiff
And
Vakamalla Bhaskara Reddy… Defendant
To.
Vakamalla Bhaskara Reddy,S/o.Poli Reddy,R/o. A.T.Agraharam ,'0' lane, Presently Sarada Colony 22nd lane , Guntur (City& Dt.)

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:11-11-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 11-11-2025

కొమ్మారెడ్డి రామకృష్ణా రెడ్డి,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.124/2021

గోపాలుని లలితమ్మ ... వాది
Vs
దేవరపల్లి క్రిష్ణ మాధవరావు ... ప్రతివాది
To
దేవరపల్లి క్రిష్ణ మాధవరావు
S/o. సత్యనారాయణ, కోసూరు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు వాది నీపై దావా పరిహరం కోరి దావా దాఖలు చేసి ఉన్నాడు. కావున నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తేది: 13-11-2025 న ఉదయం గం॥11:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేని యడల మీపై పరోక్షంగా తీర్మానం చేయబడును.

వాయిదా తేది: 13-11-2025

ఇట్లు:**వడ్డమాని శ్రీనివాస శాస్త్రి**
యస్.ఎం.వి.యల్ నరశింహరావు
అడ్వకేట్స్, దరిశి, ప్రకాశం జిల్లా.
దరిశి
తేది : 22-10-2025 సెల్ :9440109385

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.100/2024 ఇన్ ఒ.యస్.నెం.425/2016

బిట్వీన్:
మద్దుల మీరా కుమారి, వగైరాలు ...డి.హెచ్.ఆర్స్
మరియు
మోదుగుల విజయ భాస్కరరెడ్డి ...జె.డి.ఆర్.
టు,
మోదుగుల విజయ భాస్కర రెడ్డి, తండ్రి. సాంబిరెడ్డి, నివాసం.డోర్ నెం.4-15-72/5సి, పోస్టల్ కాలనీ 4వలైను, అమరావతి రోడ్డు, గుంటూరు.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.13-11-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:13-11-2025

కొండూరి కృష్ణారావు,
డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్,
డోర్ నెం.26-34-11/ఎ,
9వలైను ఏ.టి.అగ్రహారం,
గుంటూరు -4,
సెల్:9949185047

మహారాజ శ్రీ సత్తెనపల్లి 1 వ అదనపుసివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
O.S NO: 299 of 2023

బిట్వీన్
కుంచనపల్లి వెంకటేశ్వర్లు ..... పిటిషనర్ (వాది)
vs
పాతూరి గంగాధర్ రావు... రెస్పాండెంట్ (ప్రతివాది)
To,
పాతూరు గంగాధర్ రావు తండ్రి : నాగేశ్వరరావు వయసు 28 సంవత్సరాలు, వ్యవసాయం, నివాసం హుస్సేన్ నగరం గ్రామం, పెదకూరపాడు మండలం పల్నాడు జిల్లా,

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 28-10-2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 28-10-2025

శ్రీ బి.ఎల్. చిన్నయ్య,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి. సెల్ :9848771757

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.843/2025 ఇన్ ఒ.యస్.నెం.208/2014

బిట్వీన్:
కళ్ళం సాంబ్రాజ్యం ....పిటీషనరు/వాది
మరియు
షేక్ మదార్ మొహీద్దీన్ @ జిలాని
... రెస్పాండెంటు/ప్రతివాది
టు,
షేక్ మదార్ మొహీద్దీన్ @ జిలాని, తండ్రి.హాజీ బిక్కు సాహెబ్, నివాసం.పొత్తూరివారితోట, గుంటూరు.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.పిటీషనులో రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది. 28-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:28-10-2025

భట్రాజు కృష్ణ కిషోర్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
O.S NO: 82 of 2023

బిట్వీన్
మానుకొండ వెంకటరమణ. .... పిటిషనర్ (వాది)
vs
మిన్నకూరి శంకర్ .... రెస్పాండెంట్ (ప్రతివాది)
To
మిన్నకూరి శంకర్ తండ్రి : సుబ్బారావు, నివాసం డోర్ నెంబర్ :126/6/711, ఫ్లాట్ నెంబర్ 204, 2వ ఫ్లోర్,శ్రీ నిలయం, సాయిబాబా రోడ్డు,యాదవల బజారు గోరంట్ల గుంటూరు టౌన్, గుంటూరు మున్సిపాలిటీ

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 27-10-2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 27-10-2025

శ్రీ బి.ఎల్. చిన్నయ్య,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి. సెల్ :9848771757

ప్రజా ప్రకటన

నా క్లయింట్ **శ్రీ మత్తి రామారావు, తండ్రి : రంగారావు,** వయస్సు సుమారు 50 సంవత్సరాలు, నివాసం: డోర్ నెం.11-1-21, వాల్మీకి నగర్, సత్తెనపల్లి పట్టణం మరియు మండలం, పల్నాడు జిల్లా, వీరి తరపున ఇచ్చిన సూచనల మేరకు సర్వసాధారణ ప్రజలకు ఈ క్రింది సమాచారం తెలియజేయబడుచున్నది. నా క్లయింట్ గారు **19.10.2025** న ధూళిపాళ్ల నుండి కంకణాలపలి వెళ్తూ తన ద్విచక్ర వాహనంలో ప్రయాణముచేసే సమయంలో క్రింద పేర్కొన్న ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు పోయినవి. వెతుకులాట చేసినప్పటికీ, ఇప్పటి వరకు కనుగొనబడలేదు. **రిజిస్టర్డ్ సేల్ డీడ్, తేదీ.23.02.2012, డాక్యుమెంట్ నంబర్ 1157/2012, ఎస్ఆర్ఓ సత్తెనపల్లి. రిజిస్టర్డ్ సేల్ డీడ్, తేదీ 30.11.2012, డాక్యుమెంట్ నంబర్ 8023/2012, ఎస్ఆర్ఓ సత్తెనపల్లి.** పై రెండు పత్రాలు **శ్రీ మత్తి రామారావు, తండ్రి : రంగారావు** వారి పేరుమీద ఉన్నవి.

ఎవరికైనా పై పత్రాలు దొరకిన పక్షంలో, ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 రోజుల్లోగా క్రింద సంతకం చేసిన న్యాయవాది గారికి తిరిగి అందజేయవలసిందిగా విజ్ఞప్తి. ఎవరు ఈ పత్రాలను దుర్వినియోగం చేసినా, వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

స్థలం : సత్తెనపల్లి, తేది : 22.10.2025
మరూరి లింగా రెడ్డి (అడ్వకేట్)

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, నరసరావుపేట
S.O.P. No. 8/2025

Between :
Shaik Mahaboob Subhani ... Petitioner
Vs
1) The Thasildar, Nakirikallu Mandal,
2) The Branch Manager, State Bank of India, Nakarikallu .... Respondents

పై నెంబరు పిటీషనరు అయిన షేక్ మహబూబ్ సుభాని, తను షేక్ జాన్ సాహెబ్ మరియు ఆయన భార్య జాన్‌బీ అను వారలకు దత్తు కుమారుడనని, మరియు సదరు షేక్ జాన్ సాహెబ్ మరియు ఆయన భార్య జాన్‌బీ లకు నకరికల్, స్టేట్ బ్యాంక్ నందు బంగారం మరియు రూ.60,000లు ఫిక్సిడ్ డిపాజిట్ కలవని, తాను వారసుడనని తనకు సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించమని పిటీషన్ దాఖలు చేసినాడు. అందువలన శ్రీ కోర్టువారు ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్నచో తెలుపుకొన వలయునని ది. 28-10-2025 వాయిదా వేసివున్నారు. ఎవరికైనా అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకోవలెను.

వాయిదాతేది : 28-10-2025

శ్రీ గిరిరాజు అయ్యపరాజు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ : 98493 81323.

వేలం ప్రకటన
IN THE COURT OF THE VI ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
E.P.No.158/2019 in O.S.No.181/2018

Between:
Rapolu Bhaskara Rao. .....D.Hr.
And
Surepalli Taraka Rama Rao. .....J.Dr

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీ కాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్.యొక్క షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ది.07-11-2025కి వాయిదా వేసినారు.కావున వేలంపాటలో పాల్గొన దలచిన వారు ది.07-11-2025న ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట జరుగు వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.మరిన్ని వివరాలకు శ్రీ కోర్టు వారి నాజరు గారిని లేదా డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్ గారిని గాని సంప్రదించగలరు.

Schedule: Guntur Dt, Guntur Sub-Division, Municipal corporation Area, Nehru Nagar, Weavers Colony, 1st lane, bearing D.No.420/A, and extent of Ac.3-24 cents and D.No.420/B1 an extent of Ac.3-80 cents and in total out of which an extent of Ac.7-04 cents and for an extent of Ac.5-10.3/4 cents in L.P. M.No.9/60, plot No.6, Municipal Door No.8-13-60, Asst.No. 64779, RCC building site is being bounded by. East: Property belongs to G. Subba Rao-74 Feet. South:Property belongs to Yele Lakshmi-30 Feet. West:Property belongs to Kamati Ramadevi-75 Feet, North: Municipal Road-30 Feet. Within these boundaries an extent of 248-3/9 Sq. Yards. Or an extent of 207-56 Sq. Meter RCC building site Electricity Supply, Water Connection, Roof Wood, Doors, Electricity fittings etc,.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
డి.హెచ్.ఆర్.విలువ Rs.40,00,000/-
అమీనా విలువ Rs.45,00,000/-
మార్కెట్ విలువ Rs.87,90,900/-
వేలం తేది: 07-11-2025
ఫర్ ధర్ హియరింగ్ తేది:14-11-2025.

తన్నీరు సూర్యనారాయణ,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
గుంటూరు.

Ph: 08592-233005

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, భాగ్యనగర్ 1వ లైను- ఒంగోలు.

మహాజన సభ సమావేశము

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, ఒంగోలు యొక్క మహాజన సభ తేది : 10-11-2025 సోమవారం ఉదయం 11-00 గం.లకు సంఘ ప్రధాన కార్యాలయము, ఒంగోలు నందు సంఘ అధ్యక్షురాలు శ్రీమతి తాటిపర్తి ఉదయలక్ష్మీ గారి అధ్యక్షతన జరుగును. కావున మహాజన సభ సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది

పాఠశాలను సందర్శిస్తున్న ఎంపీ కేశినేని నాని

అమరావతి పాఠశాలను సందర్శించిన కేశినేని

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో ఉన్న అమరావతి పబ్లిక్ స్కూల్‌ను విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేనినాని బుధవారం సందర్శించారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న ఎంపీ కేశినేని నాని మార్గమధ్యంలో అమరావతి పబ్లిక్ స్కూల్‌ను సందర్శించి స్కూల్ కరస్పాండెంట్ సూర్యదేవర శ్రీనివాస రావుతో మాట్లాడారు. స్కూల్ అభివృద్ధిపై చర్చించారు. కరస్పాండెంట్ శ్రీనివాసరావు డైరెక్టర్ కోటేశ్వరరావు ఎంపీ కేసినేని నానికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వారితో పాటు శ్రీనివాసరావు ఫ్రెండ్ సర్కిల్ పొన్నెకంటి కిషోర్‌కుమార్, గరికపాటి రమేష్, బాచిన వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ కటకం రామ కృష్ణ, గుంటుపల్లి రోశయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

కరాటేలో కె-రిడ్స్ విద్యార్థులకు 20 పతకాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటలోని గుంటూరు ఆక్స్ ఫర్డ్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 19న జరిగిన జిల్లా స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలలో తమ విద్యార్థులు ప్రతిభ చాటి 20 బంగారు పతకాలు సాధించారని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా నరసరావుపేట మండల లోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల స్కూల్ లో అభినందన సభ ఏర్పాటు చేసి ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. నాతాని మాట్లాడుతూ ఇండియన్ స్టైల్ చీఫ్ పి.రాంబాబు ఆధ్వర్యంలో ఆర్బీ డ్రాగన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆర్బీ డ్రాగన్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ అధ్యక్షులు ఓ.శివకష్ణ సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుండి 280 మంది పాల్గొనగా తమ విద్యార్థులు 20 బంగారు, 13 వెండి, 13 కాంస్య పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపి యన్‌షిప్ సాధించించారని తెలిపారు. డైరెక్టర్ కోమటి నేని నాసరయ్య, ప్రిన్సిపాల్ జి.బర్నబాస్, క్యాంపస్ ఇంచార్జి కోట బాపూజీ విద్యార్థులను, కోచ్‌పి.సునీత వాణిని అభినందించారు.

కొమురం భీమ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గిరిజన హక్కులు, భూముల కోసం పోరాటాలు చేసిన యోధుడు కొమురం భీమ్ అని నాయకులు కొనియాడారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సాహయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రజల హక్కుల కోసం, జల్-జంగిల్-జమీన్ అనే నినాదంతో తెల్లదొరలు, నల్లదొరలు, నైజాం సర్కార్‌పైన సమర శంఖం పూరించారని చెప్పారు. గిరిజనేతర అస్తిత్వం దోపిడీపైనా, గిరిజనేతర సామ్రాజ్య వాదం పైనా పోరాడి బూటకపు ఎన్‌కౌంటర్లో అమరజీవి అయ్యారనీ, ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సిపిఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, గిరిజన రాష్ట్ర నాయకులు కుంభా నాగేశ్వరరావు, అఖిల భారత యువ జన (ఏఐవైఫ్) పట్టణ కన్వీనర్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

నిధుల వినియోగంలో సమతుల్యం పాటించండి

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉపాధి హామీ నిధుల వినియోగంలో అన్ని నియోజక వర్గాల మధ్య సమతుల్యం ఉండేలా చూడాలని కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డ్వామా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖల ప్రగతి నివేదికపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని మెటీరియల్ కాంపోనెంట్ నిధులు పూర్తిగా వినియోగించాలన్నారు. ఇప్పటికే మంజూరైన అన్ని పనులను గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న 103 చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్మా ణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సంపద సృష్టి కేంద్రాలను పూర్తి స్థాయిలో విని యోగంలోకి తీసుకురావాలన్నారు. నాగార్జున సాగర్ నీటిని శుద్ధి చేసి తద్వారా జిల్లా ప్రజలకు తాగునీరు అందించే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని వెటర్నరీ ఆసుపత్రుల్లో టాయిలెట్లు నిర్మించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి బసు, డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి, భూగర్భ జల శాఖ ఏడీ రామ బాలజీ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకట్రావు, డీపీఓ నాగేశ్వర నాయక్ పాల్గొన్నారు.

స్పందనలో ఫిర్యాదుల పరిష్కారానికి ఆదేశం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుండి అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారంతో పాటు ప్రజల సంతృప్త స్థాయిని అడిగి తెలుసుకుంటున్నామని కలెక్టర్ కృతికా శుక్లా భూపరిపాలన శాఖ ఛీఫ్ కమిషనర్ జి. జయలక్ష్మికి చెప్పారు. రాష్ట్ర సచివాలయం నుండి బుధవారం పీజీఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, పేదలకు ఇళ్లస్థలా పట్టాల పంపిణీ, సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్, జిల్లాల విభజన అంశాలపై జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఏ జయలక్ష్మి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించాలన్నారు. పేదల గృహాల లేఅవుట్‌లలో ఖాళీ స్థలాలను గుర్తించి అర్హులకు ఇళ్లు కేటాయించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్ కృతికా శుక్లా జిల్లాలో ప్రగతిని సిసిఎల్‌ఏకి తెలియజేశారు. జిల్లాలో పీజీఆర్ఎస్ దరఖాస్తులోని అంశాలను పరిశీలించి అధికా రులు దరఖాస్తుదారుల్ని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పేదల గృహాల లేఅవుట్‌లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి, అర్హులైన పేదలకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే పాల్గొన్నారు.



కలెక్టర్‌ను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

విజన్ 2047 ర్యాలీలో పాల్గొనాలని కలెక్టర్‌కు ఆహ్వానం

నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 200 టిడ్కో ఇళ్లు అన్ని సౌకర్యాలతో నిర్మాణం పూర్తి చేసుకొని, లబ్ధిదారులకు స్వాధీనం చేసేందుకు సిద్ధమయ్యాయి. ఈ ఇళ్లను నేడు లబ్ధిదారులకు అప్పగించనున్నారు. కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్ కృతిక శుక్లాను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆహ్వానించారు. కాగా ఎమ్మెల్యే బుధవారం టిడ్కో హౌసింగ్ కాలనీ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

విజన్ 2047 భారీ ర్యాలీ...

అదే సమయంలో గురువారం నరసరావుపేటలో విద్యాసంస్థల డైరెక్టర్ల ఆధ్వర్యంలో స్కూల్, కళాశాల విద్యార్థులతో నిర్వహించే 'విజన్ 2047' భారీ ర్యాలీలో పల్నాడు కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొనాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి కోరారు.

అవిశ్వాసానికి మద్దతు తెలిసిన ఎంపిటిసి సభ్యులు

ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం

ప్రజాశక్తి - కారంపూడి

మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల శారదపై తీసుకొచ్చిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికిన ఎంపీ టీసీ సభ్యులను టీడీపీ నాయకులు అభినందించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల అనంతరం మేకల శారద ప్రజలకు, ఎంపీటీసీ సభ్యులకు అందుబాటులో లేకుండా, మండల పరిషత్ కార్యాలయానికి రాకుండా అభివృద్ధి కార్యక్రమాలను కుంటు పరిచారని ఆరోపించారు. టీడీపీ ఎంపీటీసీ బోల్నేడి కనక దుర్గ శ్రీనివాసరావు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి మొత్తం 11 మంది ఎంపీటీసీ సభ్యులు మద్దతు పలకడం సంతోషకరమని నేతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అందరూ కలిసి మండల అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అవిశ్వాసానికి మద్దతు తెలిపిన ఎంపీటీసీ సభ్యులు వేముల పద్మ లింగయ్య, ఆరీఫ్, అమతలక్ష్మి, డేవిడ్, కూనిరెడ్డి సైదారెడ్డికి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్, బోల్నేడి. శ్రీనివాసరావు, ఉన్నం. లక్ష్మీనారాయణ, మునుగోటి. సత్యం, చప్పిడి. రాము, బొమ్మిన. శేషగిరి, సొసైటీ అధ్యక్షుడు నాగారపు. రామకష్ణ, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, కటికల బాలకష్ణ, తండా మస్తాన్ జానీ, బాలూ నాయక్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ పద్మావతి

ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని పల్నాడు జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మావతి సిబ్బందిని కోరారు. బుధవారం మండలంలోని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణీలు, వ్యాధి నిరోధక టీకాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సాధారణ ప్రసవాలకు గర్భిణీలను మానసికంగా సిద్ధం చేయాలన్నారు. సిజేరియన్ ప్రసవాలు తగ్గించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో తాళ్లూరు పీహెచ్సీ వైద్యులు పరిమళా పీహెచ్ఎన్ దుర్గా కుమారి, సూపర్వైజర్లు దిలీపు, శ్రీనివాసరావులు, సుభాషిని, ఫార్మసిస్ట్ ధనలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ చైతన్య పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కల్చరల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విదేశాలలో విద్యనభ్యసించడం ద్వారా అక్కడి వారి జీవితాలలోని కొత్త విషయాలను, సంస్కృతిని తెలుసుకునేందుకు దోహదపడతాయని టిసిఎస్ సంస్థ అధ్యక్షులు రెహమాన్ తెలిపారు. నరసరావుపేట మండలంలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా ఇంటర్ నేషనల్ కల్చరల్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ట్రస్ట్ కన్సల్టెన్సీ ఫర్ స్టడీస్ (టీసీఎస్, సుడాన్) సంస్థ అధ్యక్షులు రెహమాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితాన్ని కొత్త కోణంలో చూడడానికి విదేశీ విద్య తోడ్పడుతుందని అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ బర్నబాస్‌తో కలిసి కె-రిడ్జ్ స్కూల్ పరిసరాలను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వరులు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, పోలిగ్లాట్ పూలబాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిసిఎస్ అధ్యక్షులు రెహమాన్‌తో నాతాని వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు పుల్లారావు

సమన్వయంతో అభివృద్ధి

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఎంపీపీ మేచారపు అనురాధ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు 9437 హెక్టార్ల విస్తీర్ణంలో వరి, మొక్క జొన్న, పత్తి, మిర్చి, సాగు చేశారని తెలిపారు. కూటమి నాయకులు కొన్ని గ్రామాల్లో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్నారని ఎంపీటీసీ సభ్యులు ఆరోపించారు. గ్రామా లలోని విలేజ్ హెల్త్ సెంటర్లలో మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని ప్రజాప్రతినిధులు తెలిపారు. గుండ్ల పల్లి గ్రామంలోని హెల్త్ సెంటర్ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని గ్రామ సర్పంచ్ అధికారుల దృష్టికి తీసు కొచ్చారు. నకరికల్లు గ్రామ సచివాలయం పరిధి-2లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌కు రూ.30లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీ పరిధిలో పంచాయతీ నిధుల నుండి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, మండల కోఆర్డినేట్ సభ్యుడు షేక్ హుస్సేన్, తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో కాశయ్య, పంచాయతీరాజ్, ఇరిగేషన్, హౌసింగ్ ఏఈలు సురేష్, శివ, నాయక్, ఏపీఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అట్లూరి మాధురి

అండర్ స్టాండ్ యువర్ బ్రెయిన్‌పై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలోని ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం అండర్ స్టాండ్ యువర్ బ్రెయిన్ అంశంపై డాక్టర్ అట్లూరి మాధురిచే విద్యార్థులకు వగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ్ భూషణ్ రావు తెలిపారు. డాక్టర్ అట్లూరి మాధురి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునికత వేగంగా అభివద్ధి చెందుతున్న సమయంలో ఆలోచనలు, స్థాయిని పెంపొందించుకునేందుకు మానవుని మెదడు ఎంతో కీలకమన్నారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విలక్షణమైన తరగతులు యువతకు, విద్యార్థులకు అవసరమని శిక్షణా తరగతుల ద్వారా స్థిరమైన ఆలోచన కలిగిన యువతగా మారి లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు.

ట్రంప్ సుంకాలతో పాడి రైతుల విలవిల

తెనాలి మండలం కంచర్లపాలెంలో ట్రంప్ చిత్రపటాలను దహనం చేస్తున్న పాడి రైతులు, దుగ్గిరాలలో ట్రంపు చిత్రపటాల దహనం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సుంకాలు పేరుతో భారత పాడి పరిశ్రమపై దాడి చేస్తున్న ట్రంప్ నిరంకుశత్వ పాలనను నిరసిస్తూ రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. బుధవారం తెనాలి మండలం కంచర్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రంప్ చిత్రపటాన్ని దహనం చేశారు. సాంబిరెడ్డి మాట్లాడుతూ ట్రంప్ భారత్ పై విధించిన పన్నుల భారం విపరీతంగా పెంచటంతో వ్యవసాయ రంగం, పాడి పరిశ్రమ కుదేలవుతోందని, సుంకాలు దెబ్బతో రైతాంగం రోడ్డున పడే దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఒకపక్క అకాల వర్షాలతో పంట నష్టపోతున్న రైతులకు పాడి పరిశ్రమ ద్వారా కొంత ఉపశమనం లభిస్తుందనుకుంటే అమెరికా విధించబోయే సుంకాలు రైతులను మరింత పీకల్లోతో కష్టాల్లోకి నెట్టివేయనున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు సమస్యలపై అక్టోబర్ 25న తెనాలిలో జరగనున్న ఎపి పాల రైతుల సంఘం ప్రథమ జిల్లా మహాసభకు వేలాదిగా పాడిరైతులు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో బి.దాసు, కె.నరసింహారావు, బి.రమేష్, జయపాల్, శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చిత్రపటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, సిఐటియు మండల కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రంపు ప్రారంభించిన వాణిజ్య యుద్ధం భారతదేశంలో సహా ప్రపంచదేశాలు అన్నిటిలో తీవ్ర ప్రభావం చూపుతోం దన్నారు. అనేక దేశాలు అమెరికా వాణిజ్య యుద్ధాన్ని ఖండించి అమెరికాపై ప్రతిగా సుంకాలు విధించాయని గట్టిగా ప్రతిఘటించిన చైనా, మెక్సికో వంటి దేశాలతో అమెరికా రాజీ పడిందని చెప్పారు. భారత్ నుండి ఏగుమతయే టెక్స్‌టైల్, దుస్తులు, రొయ్యలు, చేపలు ఇతర సముద్ర ఉత్పత్తులు, లెదర్, వజ్రాభరణాలు, సినిమాలు, ఫార్మా లాంటి అన్నిటి పైన ట్రంపు సుఖాలు విధించాడని చెప్పారు. మరోవైపు వ్యవసాయ ఉత్పత్తుల మీద శుంకాలను కూడా ఎత్తివేయించి భారత మార్కెట్లను అమెరికాతో నింపేయా లన్నది ట్రంపు ఎత్తుగడని చెప్పారు మనదేశ వ్యవసాయ డైరీ ఉద్యానవన, ఉత్పత్తుల ధరలు పడి పోతాయని రైతాంగం దివాలా తీసి మొత్తం వ్యవసాయం ఇది నిరీవీర్యంవు తుందని చెప్పారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వై.బ్రహ్మేశ్వర రావు, ఎన్.సుబ్బారావు, ఆశీర్వాదం వై.శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు రమణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - గుంటూరు

పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించటంతో పాటు, రక్షిత తాగునీరు సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ, తెనాలి, పొన్నూరు మున్సిపాల్టీల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణాల్లో మంచినీటి సరఫరా, వ్యర్థాల సేకరణ, నిర్వహణ, సాలిడ్, లిక్విడ్ వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు, మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులు, వివిధ అంశాలపై ప్రజల ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో యూజీడీ పనులు, అమృత్ 1.0 ఫేజ్ 2 పనులు, పీవీకే నాయుడు అభివృద్ధి ప్రాజెక్టు, ఆర్వోబీ ప్రాజెక్టులు, ఎంటీఎంసీ పరిధిలో సీఆర్డీఏ నిధులతో చేపడుతున్న పనులు వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెలరోజుల్లో పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సమావేశంలో జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, ఎంటీఎంసీ అదనపు కమిషనరు శకుంతల, తెనాలి మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్, నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు, మాట్లాడుతున్న ముఖ్య అతిధులు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తెనాలి డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి (డిఈఓ) జి.శాంత కుమారి ఆకాంక్షించారు. బుధవారం పెనుమాక వందేమాతరం హైస్కూల్లో అండర్-17 బాల బాలికల 69 వ పాఠశాలల గేమ్స్, తెనాలి డివిజన్ స్థాయి ఆటల పోటీలు జరిగాయి. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. శాంతకుమారి మాట్లాడుతూ పోటీలలో 8 మండలాలకు చెందిన సుమారుగా 640 మందికి పైగా క్రీడాకారులు వాలీ బాల్, ఖోఖో, కబడ్డీ ఆటలలో పాల్గొనడం పట్ల అభినందనలు తెలిపారు. ముఖ్య అతిథులుగా తాడేపల్లి మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గుంటూరు జిల్లా రైతు సంఘ నాయకుడు కళ్ళం రాజశేఖర రెడ్డి , పెనుమాక ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు కళ్ళం శివ గోవింద రెడ్డి, పెనుమాక టిడిపి గ్రామ అధ్యక్షుడు పి. వీరేంద్ర నాథ్ (బాబీ), మంగళగిరి టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు రంగబాబు, ఎస్ఎంసి చైర్మన్ తెనాలి కోటేశ్వర రావు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

వాలీ బాల్ బాలుర విభాగంలో తాడేపల్లి మండలం విన్నర్, దుగ్గిరాల మండలం రన్నర్, బాలికల విభాగంలో చేబ్రోలు మండలం విన్నర్, తెనాలి మండలం రన్నర్, కబడ్డీబాలుర విభాగంలో తాడేపల్లి మండలం విన్నర్, కొల్లిపర మండలం రన్నర్, బాలికల విభాగంలో తాడేపల్లి మండలం విన్నర్, కొల్లిపర మండలం రన్నం, ఖో ఖో బాలుర విభాగంలో మంగళగిరి మండలం విన్నర్, తాడేపల్లి మండలం రన్నర్, బాలికల విభాగంలో మంగళగిరి మండలం విన్నర్, తాడేపల్లి మండలం రన్నర్‌గా విజయం సాధించారని తెనాలి డివిజన్ కో ఆర్డినేటర్ బి. రమేష్ బాబు తెలిపారు. పోటీలు విజయవంతానికి ప్రధానోపాధ్యాయులు జి.అనంతశివ, వ్యాయామ ఉపాధ్యాయులు జి.జితేంద్ర కుమార్, కె.నాగరాజు, యంరవి, కె.రజిని నాయక్, డి.భాస్కర్, ఎన్.రవి, హరికృష్ణ, మంజులత, సుజాత, రాధిక, మంజుల వాణి, యం. సూర్య ప్రకాష్ తదితరులు కృషి చేశారు.

పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ పారిశుధ్య కార్మికులు స్థానిక సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ రాజధాని అమరావతిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న ఆగస్టు, సెప్టెంబర్ నెలల జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈనెల 10వ తేదీన తుళ్లూరు సిఆర్డిఏ కార్యాలయం వద్ద రాజధాని గ్రామాలలోని పారిశుధ్య కార్మికులందరూ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన నేపథ్యంలో అదే రోజు రాత్రి ఏజెన్సీ నిర్వాహకులు ఆగస్టు నెల జీతాన్ని కార్మికుల అకౌంట్‌లో జమ చేశారని అన్నారు. రెండో నెల పెండింగ్ ఉన్న జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని కోరిన మీదట 13వ తేదీ సెప్టెంబర్ నెల జీతాన్ని కార్మికుల అకౌంట్లో ఏజెన్సీ జమ చేయగా కొన్ని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీతాలు జమ కాలేదని అన్నారు. ఈ విషయాన్ని సిఆర్‌డిఏ అధికారులు, ఏజెన్సీ దృష్టికి కార్మిక సంఘం తీసుకువెళ్లిందని ఏజెన్సీ నిర్వాహకు లు సాంకేతిక కారణాల వలన కార్మికుల అకౌంట్లో జమ చేసిన జీతం వెనక్కి వచ్చిందని తిరిగి చెల్లిస్తామని చెబుతూ ఇప్పటివరకు కాలయాపన చేశారని అన్నారు. కార్మికులకు పెండింగ్ ఉన్న జీతాలు చెల్లించే విషయంలో ఏజెన్సీ సాకులు చెప్పడం మాని వెంటనే వారి పెండింగ్ జీతాన్ని జమ చేయాలని రవి డిమాండ్ చేశారు. రాజధాని పారిశుధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న జీతాలను వెంటనేవారి జమ చేయకపోతే మరలా ఆందోళన చేపడతామని రవి హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షురాలు సిహెచ్ సుశీల, నాయకులు ఎన్ వీర లంకమ్మ, వి.బుజ్జి, జె.లక్ష్మీ తిరుపతమ్మ, ఎం.మేరీ, కె.అరుణ్ కుమార్, మాలతి, పి.రూతమ్మ, జి.మల్లేశ్వరి, మధురవాణి, చలివేంద్రం జయమ్మ, జయమేరి తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌డిఏ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న రాజధాని పారిశుధ్య కార్మికులు

మాట్లాడుతున్న డాక్టర్ హరికృష్ణ, పాల్గొన్న డాక్టర్లు కృష్ణ స్రవంత్, అమూల్య

వచ్చేనెల 27న మెడికవర్ ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో స్థానిక ఏటుకూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన మెడి కవర్ వైద్యశాలను ప్రారంభిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరికృష్ణ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 27వ తేదిన మెడికవర్ ఆసుపత్రి ప్రారంభిస్తామన్నారు. ఈ ఆస్పత్రిలో 450 బెడ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. తమ వైద్య సంస్థ ద్వారా ఏడేళ్ళ కాలంలోనే ఇండియా నంబర్ వన్ ఎదిగామన్నారు. తమకు రాష్ట్రంలో ఇప్పటి వరకూ తొమ్మిది ఆసుపత్రులున్నాయని, ఆదిత్యతో మరో రెండు ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఒక్క ఏపిలోనే 3000 బెడ్స్ ఉన్న అతి పెద్ద ఆసుపత్రిగా అవతరిస్తుం దన్నారు. ఏడేళ్ళ క్రితం గుంటూరులో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించామని, ప్రస్తుతం మెడికవర్ తో కోలాబరేషన్ తో మెరుగైన, అధునాతన వైద్య సేవలు గుంటూరులోనే అందుబాటులోకి వస్తాయని ఆదిత్య ఆసుపత్రి ఎండి క్రిష్ణ స్రవంత్ అన్నారు. మెరుగైన వైద్యం కోసం రోగులు ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదన్న ఉద్దేశంతోనే మెడికవర్ తో కలిసి పనిచేస్తున్నామన్నారు. భవిష్యత్తులో అడ్వాన్స్ ట్రీట్ మెంట్, అధునాతన పరికరాలతో వైద్యం అందించేందుకు యువ వైద్యం బృందం అందుబాటులో ఉంటుందని ఆదిత్య వైద్యురాలు అమూల్య చెప్పారు. సమావేశంలో డాక్టర్ శ్రీలక్ష్మి, పి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథాన్ని పరిశీలిస్తున్న డిపిఓ

చల్లావారిపాలేన్ని సందర్శించిన డిపిఒ

ప్రజాశక్తి - గుంటూరు

రూరల్ మండలంలోని చల్లావారిపాలెంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి బి.వి.సాయికుమార్ పర్యటించారు. గ్రామంలో ఇంటి పన్ను దారులకు స్వర్ణ పంచాయతీ పోర్టల్ నుండి ఫోన్లు ద్వారా ఇంటీ పన్నుల డిమాండ్ నోటీసులు ఇంకనూ వెళ్ళని వారి వివరాలు పరిశీలించారు. అనంతరం చల్లావారిపాలెం గ్రామంలో డ్రై వేస్ట్ సేకరిస్తున్న స్వచ్ఛ రథాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - చేబ్రోలు

పేదలు సొంత ఇంటి నిర్మాణం కొరకు నవంబరు 5 లోపు మీ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి తెలిపారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో జరిగిన వెబ్ఎక్స్ సమావేశంలో ఎండి హౌసింగ్ ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ ద్వారా లబ్ధిదారుల ఎంపిక కోసం కొద్ది నెలల క్రితమే సర్వే పూర్తి చేశామన్నారు. అయితే అర్హత ఉండి కూడాప్రభుత్వ అనుమతి లేనందువలన దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న వారికి ఇది ప్రభుత్వం తీపి కబురనే చెప్పాలి. గ్రామాల్లో ఈ దిశగా సిబ్బంది కార్యాచరణ పనుల ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. సమవేశంలో హౌసింగ్ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

27న వెల్దుర్తికి చంద్రబాబు రాక

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 27న వెల్దుర్తి వస్తున్నట్లు సీఎంవో కార్యాలయం నుంచి బుధవారం అధికారికంగా ప్రకటన వెలువడింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టిడిపి శ్రేణులు ముమ్మరం చేశాయి.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వెల్దుర్తి

భూమి పూజ చేస్తున్న అక్కిరెడ్డి

కూటమి ప్రభుత్వ హయాంలో మాచర్ల నియోజకవర్గ ప్రజలు గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని చూస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు సాయి వివేకానందరెడ్డి అన్నారు. మండల పరిధి లోని ఉప్పలపాడు గ్రామంలో ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు బుధవారం టీడీపీ యువనాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మండల నాయకులతో కలసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే జూలకంటి పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఏఈ పి.శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు నర్రా గురువారెడ్డి, కేసిరెడ్డి హనిమి రెడ్డి, మల్లికార్జునరావు, డి. శ్రీను, ఉప్పలపాడు గ్రామ

ఖోఖో జాయతీ జట్టుకు సింహాద్రినాయక్

ప్రజాశక్తి-ఈపూరు

కృష్ణా జిల్లా గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18వ తేదీన జరిగిన ఖో-ఖో పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు తమ కళాశాల విద్యార్థి సింహాద్రి నాయక్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. కర్ణాటక రాష్ట్రం లోని దావణగెరేలో ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు జరిగే సీనియర్ సౌత్ జోన్ జాతీయస్థాయి ఖో-ఖో పోటీలలో సింహాద్రి నాయక్ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల సెక్ర టరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాప కులు బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, సాయి ప్రసాద్, ఎం దాసు అభినందించారు.

గుంటూరు జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా శాంతి భద్రతలపై చర్చించారు.

పత్తి, మిర్చి పొలాల్లో అధికారుల పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

వ్యవసాయ అధికారుల సూచనలను, సలహాలను పాటించి అధిక దిగుబడిని పొందాలని, జిల్లా వ్యవసాయ సలహా సాంకేతిక కేంద్రాల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్త నగేష్ రైతులకు తెలిపారు. మాచర్ల మండలం రాయవరం గ్రామంలో పత్తి, మిరప పంట పొలాలను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రత్తి పంటలో గులాబి రంగు పురుగును నియంత్రించడానికి ఫెరమోన్ ట్రాప్స్ ఎకరానికి 20 చొప్పున పెట్టుకోవాలని సూచించారు. ప్రత్తి పంటలో తెల్ల దోమ నివారణకు లీటరు నీటికి డైఫెన్తురియన్ 1.25 గ్రాములు, పచ్చ దోమ నివారణకు లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 ఎంఎల్, పిండి నల్లి నివారణకు లీటరు నీటికి ప్రొఫెనోఫాస్ 2.5 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి.జగదీశ్వరరెడ్డి, మాచర్ల వ్యవసాయ విస్తరణాధికారి మార్కండేయులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది జి. ప్రతాప్‌కుమార్, యం. శివా నాయక్, బి. అంజి నాయక్, రాయవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న డిఎస్‌పి, సిఐ, సిబ్బంది

టిడ్కో గృహాలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని 52 ఎకరాల టిడ్కో గృహాల్లో బుధవారం తెల్ల వారు జామున నరసరావుపేట సబ్ డివిజన్ స్థాయి పోలీసులు నియోజక వర్గాల స్థాయిలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 160 మంది సిబ్బందితో డీఎస్పీ హనుమంతరావు, చిలకలూరిపేట పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు, ఆధారాలు లేని 90కు పైగా మోటార్ బైక్‌ల ను, ఒక ఆటోను, రెండు కొడవళ్ళు, రెండు గడ్డ పారాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో ఎవరు నివసిస్తున్నారనే దానిపై పోలీసులు వివరాలు సేకరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిని వదిలి పెట్టమని డీఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. సంఘ విద్రోహ శక్తులతో సంబంధాలు ఉన్నారా లేదా అనే కోణం లోనూ ఆరా తీస్తున్నామన్నారు. పట్టణంలో శాంతి భద్రత లను కాపాడేందుకు తనిఖీలు కొనసాగుతాయన్నారు సిఐలు, ఎస్ఐలు, వివిధ హోదాల్లో ఉన్న సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ మద్యం కేంద్రంగా తాడేపల్లి ప్యాలెస్

ప్రజాశక్తి - పెదకూరపాడు

కల్తీ మద్యం ఉత్పత్తి కేంద్రంగా తాడేపల్లి ప్యాలెస్ ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. బుధవారం నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలు, పాపాలను దాచిపెట్టేందుకు నాటకాలు ఆడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో జగన్‌మోహన్ రెడ్డి లిక్కర్ మాఫియాను నడిపి రూ.3500 కోట్లను దోచుకున్నా రన్నారు. జే-బ్రాండ్ల పేరుతో రాష్ట్ర ప్రజలకు అమ్మిన నాసిరకం మద్యానికి 30వేల మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది అనారోగ్యానికి గురయ్యారన్నారు. చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో కల్తీ మద్యం కేసులు కూడా వైసీపీ కుట్రలో భాగమేనన్నారు. వైసీపీ మద్యం మాఫియాలో మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

నేతలు నిందితులుగా ఉన్నా, వారిని జగన్ పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదన్నారు. డిస్టిలరీలు, డిపోలు, బార్లలో ఆకస్మిక తనిఖీలు, ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తున్నా రన్నారు. గతంలో విజయవాడలో వైసీపీనేత మల్లాది విష్ణుకు చెందిన బార్‌లో కల్తీ మద్యం తాగి ఆరుగురు చనిపోయినా, జగన్ ఆయనకు పార్టీ టికెట్ ఇచ్చాడని, ఆ నాయకుడిపై ఎటు వంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. కల్తీ మద్యం కుంభ కోణంలో జగన్ తన దోపిడీని కప్పిపెట్టుకునేందుకు కుట్ర నాటకం ఆడుతున్నారని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై చేస్తున్న కుట్రలు ఆపాలని హెచ్చరించారు.

ఏఎన్‌యు కబడ్డీ జట్టుకు ఎంఏఎం విద్యార్థిని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాల కబడ్డీ పోటీలకు తమ విద్యార్థిని షేక్. అఫ్రిన్ ఎంపికైనట్లు ఎంఏఎం కళాశాలల ఛైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఫార్మసీ కళాశాలకు చెందిన విద్యార్థి షేక్ అఫ్రిన్ ఈనెల 27న కర్ణాటక రాష్ట్రం మంగుళూరు యూనివర్సిటీలో జరగనున్న సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. అఫ్రిన్‌ను కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జై శంకర్

కళాశాల యాజమాన్యంతో ఎంపికైన విద్యార్థి అఫ్రిన్

యాదవ్‌ను కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ఎంఏఎం ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మాచినేని ప్రసాద్ అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న పులి హరి

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

ప్రజాశక్తి - మాచర్ల

ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతానికి కృషి చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి కోరారు. మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం బుధవారం మాచర్ల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో హరి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు అందిస్తున్నారన్నారు. అభివృద్ధి కోసం మ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న కృషికి తోడుగా కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ ముందుకు సాగాలన్నారు. స్థానిక ఎన్నికలకు ప్రణాళిక బద్దంగా సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. శవరాజకీయాలు, స్వార్థ రాజకీయాలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, ఐటి కోఆర్డినేటర్ ఆరిగెల వెంకట్రామయ్య, వీరమహిళ కొప్పుల వెంకటరమణ, రాచమల్ల నజూర్ యాదవ్, వెండి నాగ శేషయ్య, బీమా అమరయ్య, రుద్రాల రవి, కొత్త గోపి, బి. నాసరయ్య, ఆవుల కోటయ్య, బూస శ్రీనివాసరావు జనసైనికులు పాల్గొన్నారు.

కంప్యూటర్ రూమును ప్రారంభించిన ఎమ్మెల్యే పుల్లారావు

సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ రూము ఏర్పాటు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర విద్యారంగంలో లోకేశ్ విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్ కోసం నూతన ఆలోచనలు చేస్తున్న ఘనత మంత్రి లోకేశ్‌కే దక్కుతుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక శారదా హైస్కూల్లో రూ.42 లక్షలతో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్ఆర్ఐ గోరంట్ల వాసు రూ.లక్షతో శారదాహైస్కూల్ విద్యార్థులకు అవసరమైన బోధనా ఉపకరణాలు అంద చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 130 పాఠశాలలకు వాసు ఉపకరణాలు అందించారని, ఆయన దాతృత్వం విద్యార్థులకు వరమని చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూ రి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి ఎం. రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్, వార్డునాయకులు గెరా రాము, పిల్లి లెనిన్, జి.మాణిక్యారావు, కూటమి ముఖ్య నాయకులు, పాఠశాల చైర్మన్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డుల పంపిణీని వేగవంతం చేయండి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్మార్ట్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని మాచర్ల తహశీల్దార్ బి. కిరణ్‌కుమార్ రేషన్ డీలర్లను ఆదేశించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెల రేషన్ కార్డుదారులందరికీసరుకులు సక్రమంగా అందివ్వాల ని, ఎవరైన అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్‌లో వున్న స్మార్ట్ కార్డులు వేగవంతంగా లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. రెవిన్యూఅధికారులు రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

రామాలయంలో అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి - మాచర్ల

కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా నడక బృందం ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాచర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రా రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని, పదేళ్లుగా ప్రతి కార్తీక మాసంలో నెలరోజులపాటు నడక బృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో నడక బృందం సభ్యులు గోనుగుంట్ల రామ్మూర్తి, భవనారి కొటేశ్వరవు, తిరుపతయ్య, మొరా వెంకటరెడ్డి, బ్రాహ్మరావు,బచ్చ రామారావు, వెంగళరెడ్డి, చీదేళ్ల వెంకట నారాయణ, కోటిరెడ్డి, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని అయ్యప్ప దేవాలయం, రామప్ప దేవాలయం, మాత అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో కార్తీక మాసం అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - క్రోసూరు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా క్రోసూరు మండలంలోని నాగవరం, హస్సనాబాద్ గ్రామాల్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల వైసీపీ అధ్యక్షులు వెలది అప్పారావు ఆధ్వర్యంలో వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే భవిష్యత్తులో పేద ప్రజల పిల్లలు డాక్టరు చదివే పరిస్థితి లేదని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.5వేల కోట్లు ఖర్చుపెట్టి మెడికల్ కాలేజీలు, ఆసుపత్రులను నిర్మించాలని అన్నారు. టి.అప్పిరెడ్డి, పి. కోటయ్య, జి.దాసు, షేక్ ముస్తఫా, సాం బయ్య, చినబాబు, భిక్షమయ్య అక్బర్, నరసయ్య, ఏ. రోశిరెడ్డి , చిన్నబాబు, వి. దేవదానం, సయ్యద్ సైదా, ఏ.వెంకటేశ్వర రావు, సి. ఒకమ్మరావు, ఎల్. కృష్ణంరాజు, పి.అప్పల నరసయ్య, కె.అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

సత్రశాల ఆలయంలో న్నదానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ (రెంటచింతల)

కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని కష్ణానది ఒడ్డున సత్రశాల శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో అన్నదానం ప్రారంభించారు. అబ్బిరెడ్డి మురళీ కుమారి దంపతులు సుమారు 875 మందికి అన్నదానం చేశారు. మాల ధరించిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ జీవీ శివయ్య, మెంబర్లు, ఈవో గాదే రామిరెడ్డి, ప్రభురాజు యాదవ్, నీలం మల్లయ్య గొట్టం శ్రీనివాసరెడ్డి, లింగయ్యయాదవ్, సుమంత్ రెడ్డి రామకష్ణ, నల్లబిరుదు నరశింహారావు పాల్గొన్నారు.

రోడ్డుపక్కన చెట్లలోకి దూసుకెళ్లిన బస్సు

చెట్లలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్లలోకి దూసుకెళ్లింది. గుంటూరు నుండి మాచర్ల వెళుతున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు అదుపుతప్పి చెట్లలోకి దూసుకెళ్లింది ఈ సంఘటన సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం గురుకుల పాఠశాల సమీపంలో బుధవారం జరిగింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకపోవటంతో ఊపిరి పీల్చుకున్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రతినిధులు

కష్వి ఆర్ట్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లి గ్రామంని కష్వి ఆర్ట్స్ (డ్రాయింగ్ ఇనిస్టిట్యూట్) ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూట్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వాహకులు దీపావళి పండుగకు ఉపయోగపడే అనేక పరికరాలను మంగళవారం విద్యార్థులచే తయారు చేయించారు. దీపాలు, క్రాఫ్ట్, అలంకరణలు, పేపర్ లాంతర్లు, రంగోలీలను తయారు చేసిన డ్రాయింగ్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ మా కష్వి డ్రాయింగ్ నెలకొల్పిన అనతి కాలంలోనే విద్యార్థులకు కళాత్మక విలువలు పెంపొందించేందుకు వినూత్నంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యతో పాటు తమ తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకునేందుకు కృషి చేసిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హోం కంపోస్ట్ తయారీ పై అవగాహన

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక ఏడు, ఎనిమిది వార్డుల్లోని అపార్ట్‌మెంట్ నిర్వాసితులకు హోం కంపోస్ట్ తయారీపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వచ్చినటు వంటి చెత్త, ఆహార వ్యర్థాలతో కంపోస్ట్ తయారు చేసుకోవచ్చునని, అపార్ట్‌మెంట్ ప్రజలకు అవగహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్‌పర్సన్ మాలేపాటి హరిప్రసాద్, మునిసిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, నాగర దీపిక పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న ఖాశిం పీరా, తదితరులు

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - పెదనందిపాడు

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజల వైద్య ఆరోగ్య భద్రత కోసం స్థానిక ఎస్సీ కాలనీలో కోటి సంతకాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ షేక్ ఖాశిం పీరా మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలనే వైఎస్ఆర్ ఆశయాల మేరకు మాజీ ముఖ్యమంత్రిచవైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేయడం కాకుండా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేసి ప్రజలపై పెనుభారం మోపాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు కూరేటి భూషయ్య, సర్పంచ్ పద్మారావు, ఉప సర్పంచ్ దివ్వి రాంబాబు, నాయకులు ధూళిపాల సుబ్బారావు, గద్దె చెంచు రామారావు, సురేషు, సుబ్బారావు, జంపని సంజీవరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - కొల్లిపర

విద్యార్థులు ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి బుధవారం తెలిపారు. ఈనెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు పెడుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఐదు నుంచి 15 సంవత్సరాలలో విద్యార్థులు బయోమెట్రిక్ అప్‌డేట్ విధిగా చేయించుకోవాలని ఆమె సూచించారు.

అభివృద్ధి చెందడమూ బాలల హక్కే

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మాట్లాడుతున్న సిస్టర్ విద్య, తదితరులు

గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా బుధవారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో బాలల సంరక్షణ.. బాలల హక్కులపై అవగాహన చర్చ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్య మాట్లాడుతూ బాలలు చాలా సున్నిత స్వభావం గల మనస్తత్వం కలిగి ఉంటారన్నారు. బాలల హక్కులు అంటే కేవలం జీవించే హక్కు రక్షణ హక్కు పాల్గొనే హక్కు అభివృద్ధి చెందే హక్కు మాత్రమే కాదని, మానసిక స్థితి తెలుసుకొని పిల్లల భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పిల్లలతో స్నేహ స్వభావంతో మెలుగుతూ ఏ సమస్య వచ్చినా మేమున్నామని భరోసా కల్పించాలని, అప్పుడే రేపటి పౌరులుగా ఎదుగుతారనీ అన్నారు. గుడ్ షెఫర్డ్ ప్రతినిధి అనూష మాట్లాడుతూ బాలల హక్కుల గురించి పిల్లలకు తెలియజేయటంలో పెద్దల పాత్ర చాలా అవసరం అన్నారు. గుడ్ షెఫర్డ్ ప్రతినిధి నాగమణి మాట్లాడుతూ హింస, దోపిడీ నుండి బాలలకు రక్షణ కల్పించటం సామాజిక అభివృద్ధిలో ప్రధానమైందని అన్నారు. బాలలపై హింస అనేది ఏ ప్రాంతంలో జరిగిన 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేసి బాలలను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిర్రావూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ శ్రీ, గుడ్ షెఫర్డ్ ప్రతినిధులు ఎ.పోతరాజు, ఎం.నాగమణి, జె.ఇస్రాయిల్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మహిళా పోలీస్ గుడిసె నికిత తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయాధికార్లు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వర్షాలు అధికంగా పడుతున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో ఉన్న రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ అందుబాటులో ఉంటూ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులను ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆదేశించారు. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువులు, పురుగు మందులు సరైన సమయానికి సరఫరా చేయాల సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎన్.మోహన్‌రావు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు బి.కిషోర్, సుగుణబేగం, సిహెచ్.సునీత, సుబ్రమణ్యం, సుధాకర్, సొసైటీ చైర్మన్లు, కూటమి ముఖ్య నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దాతల సాయం ప్రశంసనీయం

ప్రజాశక్తి - పెదనందిపాడు

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ జాకబ్, దాత గీత హారిక

స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలోని భవిత సెంటర్లో ప్రత్యేక అవసరాలు గలిగిన విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నారని శుక్రవారం వారికి దాతలు పలు విధాలుగా సహకరించడం ప్రశంసనీయమని మండల విద్యాశాఖ అధికారి 2 పి.జాకబ్ కొనియాడారు. ఈ విద్యార్థులకు తాను పలు రకాలుగా సహాయ సహకారాలు అందించటమే కాక, మరికొందరి దాతల చేత కూడా సాయం అందజేస్తున్న స్ఫూర్తి దాత అంగన్‌వాడీ టీచర్ అమరేశ్వరి సేవలు ప్రశంసనీయమన్నారు. బుధవారం అమరేశ్వరి నేతృత్వంలో దాత కమ్మ గీత హారిక ప్రత్యేక అవసరాలు గలిగిన 25 మంది భవిత విద్యార్థులకు దుప్పట్లు పండ్లు ఎంఈఓ జాకబ్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ స్కూల్ ఉపాధ్యాయులు కె.వి.ఎస్.పూర్ణచంద్రరావు, పరిమళ, నాగమణి, వెంకాయమ్మ, సంతోషం, భవిత సెంటర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను స్థానిక టిడిపి నాయకులు బాధితులకు బుధవారం అందజేశారు. ఉండవల్లి గ్రామానికి చెందిన గోగు హరిప్రసాద్‌కు మంజూరైన రూ. 73,129, దుర్గం నవ్యశ్రీకి రూ. 42,605, పొలగాని లిఖితకు రూ. 25,574 విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ఉండవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా నరేంద్ర, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతి బసు, గాదె బసివిరెడ్డి, గాదె శ్రీను, కూనపురెడ్డి రమేష్, సోమారావు, శ్రీకాంత్, రాము, ప్రమీల, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలపై సమీక్ష

ప్రజాశక్తి - చేబ్రోలు

వైద్య ఆరోగ్య సేవలపై గుంటూరు ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేజెండ్ల పిహెచ్‌సి వైద్యాధికారి బాబురావు మాట్లాడుతూ రోగ నిరోధకత, తల్లి మరియు శిశు ఆరోగ్య సేవలు, గర్భం, ప్రసవం, చిన్నతనంలో అవసరమైన ఆరోగ్య సంరక్షణను గురించి సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. సమర్థవంతమైన వైద్య ఆరోగ్య సేవలు అందించడం ద్వారా తల్లులు, పిల్లల ఆరోగ్యం, భద్రత, శ్రేయస్సును ప్రోత్సహించడం, నిర్వహించడంపై సిబ్బంది దృష్టి పెట్టాలని కోరారు. వైద్యశాలకు సంబంధించి గడువు దాటిన బకాయిలను పూర్తి చేయటం వంటి అంశాలను సమీక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజరీ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఓ లు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ ఎ.శ్రావణబాబు

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

323వ రోజుకు కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 323 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కార్మిక నాయకులు కూరపాటి స్టీవెన్, షేక్ సుభాని, డి.నాగేశ్వరావు, వైసాంబశివరావు, ఎం.గురవయ్య ప్రారంభించారు. దీక్షల్లో దామవరపు సువర్ణకుమారి, దేరంగుల రమణమ్మ, వేము రిబ్కా, మొలక శారదా, ఉప్పు కాసమ్మ కూర్చున్నారు. కార్యక్రమంలో యహోషువ, పిచ్చయ్య, అంకయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరావు, ఏసోబు, సాంబశివరావు, సుబ్బారావు, మాణిక్యారావు, ఇశ్రాయేల్, సూర్యప్రకాష్, మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

దోడ్డుపై సంచరిస్తున్న కొండచిలువ

జనావాసాల మధ్య కొండచిలువ

ప్రజాశక్తి - తాడేపల్లి

స్థానిక అంజిరెడ్డి కాలనీలో ప్రజలు నివసించే ఇళ్ల మధ్యకు బుధవారం సుమారు 7 అడుగుల పొడవు ఉన్న కొండ చిలువ ప్రత్యక్షమైంది. స్థానికులు భయంతో పరుగులు తీశారు. కొంతమంది ధైర్యం చేసి కొట్టి చంపేశారు. రైల్ ట్రాక్ పక్కనే పెద్ద ఎత్తున పిచ్చి చెట్లు మొలిసి గుబురుగా ఉండటంతో తరసుగా విష కీటకాలు ఇళ్ల మధ్యకు వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

అధికారుల సమంక్షంలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న మహిళలు

ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ హుండీ కానుకలను బుధవారం లెక్కించారు. 28 లక్షల 22 వేల 339 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యదర్శి కె.సునీల్ కుమార్ తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. వెంకట శ్రీనివాసులు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డి.రంగ ప్రసాద్, అర్చక స్వాములు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి.

ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - పెదకాకాని

చిత్రపటం అందజేస్తున్న అర్చక స్వాములు

స్థానిక మల్లేశ్వరస్వామిని ఎపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల్ కృష్ణారావు దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి, దర్శనం ఏర్పాట్లు చేశారు. వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేయగా శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు.

యార్డులో పోతలు పోస్తున్న హమా లీలు

పెరిగిన పసుపు ధరలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యాడ్‌లో బుధవారం పసుపు ధరలు పెరిగాయి .దీపావళి శని ఆదివారాల సెలవు అనంతరం వారం రోజుల తర్వాత మార్కెట్ లో క్రయ విక్రయాలు ప్రారంభమయ్యాయి. పసుపు పసుపు కొమ్ములు కనిష్ట ధర 11300 గరిష్ట ధర మరియు సగటు ధర 11 వేల 600 రూపాయలు పలుకగా దుంపలు కనిష్ట ధర 10611 గరిష్ట ధర 11600 మరియు సగటు ధర 11300 పలికినవి. 300 క్వింటాళ్ల అమ్మకాలు జరిగాయి. ఏప్రిల్ మే నెలలో 13 వేల రూపాయలు ధరలు పలికిన అనంతరం క్రమంగా తగ్గుతూ వచ్చాయి. ఈరోజు 11 వేల రూపాయల మార్క్ దాటడంతో ధరలు ఇంకా పెరుగుతాయని రైతులు వ్యాపారస్తులు ఆశిస్తున్నారు. ఈ సంవత్సరం గుజరాత్ మహారాష్ట్రలో వరదలు రాగా డెల్టా ప్రాంతంలో అధిక వర్షాలు కులుస్తుండటం వలన దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్తులు తెలిపారు. దీనితో దిగుబడి తగ్గి ధరలు పెరుగుతాయని అభిప్రాయపడుతున్నారు. రైతుల వద్ద దాదాపు రెండు లక్షల బస్తాల పసుపు నిల్వ ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ధరలు పెరుగుతాయి అనే ఆశతో నిల్వ చేస్తున్నట్లు వ్యాపారస్తులు తెలిపారు.

తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఉచిత ఇసుకకు ఇబ్బందులు లేకుండా చూడండి..

తహాశీల్ధార్‌కు ఇసుక కార్మికులు వినతి

ప్రజాశక్తి - అచ్చంపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పథకాన్ని ఉపాధి పొందుతున్న ఇసుక కార్మికులకు ఇసుక రీచ్‌లలో ట్రాక్టర్లకు లోడ్ చేసేందుకు ఇబ్బందులు లేకుండా చూడాలని అచ్చంపేట మండలం ఇసుక కార్మికులు తహాశీల్దార్ నాగరాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు జి రవిబాబు కూలీల తరపున తాసిల్దార్ తో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇసుక కార్మికుల యూనియన్లకు రీచులలో లోడ్ నింపేందుకు కొందరు ఆటంకం కలిగిస్తున్నారని, రెండు రోజుల క్రితం కొత్తపల్లి ఇసుక రీచ్ లో ట్రాక్టర్లు బయటకు రానికుండా పెద్ద గోతులు తీయించారన్నారు. గతంలో అచ్చంపేట మండలంలో ఎన్నో ఇసుకరీచులలో యూనియన్లు ఇసుక లోడింగ్ చేస్తూ జీవనోపాధి పొందారని తాసిల్దార్ దఅష్టికి తెచ్చారు కొత్తపల్లి ఇసుక రీచ్ ను సందర్శించి ఇసుక కూలీలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలంటూ ఆయన కోరారు రైతు సంఘం నాయకులు ఆర్ వెంకటేశ్వర్లు, కౌలు రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతరావు, కేకే రెడ్డి , ఇసుక కార్మికులు తహశల్దార్‌కు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

పరుగుపందెంలో పాల్గొన్న రెవెన్యూ ఉద్యోగులు

ఉల్లాసంగా ఏపీఆర్ఎస్ఏ క్రీడా ఎంపికలు

ప్రజాశక్తి - గుంటూరు

రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్‌లో అనంతపురంలో జరిగే రెవెన్యూ క్రీడలకు సంబంధించి బుధవారం గుంటూరు జిల్లా క్రీడా ఎంపికలు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించారు. పోటీలలో రెవెనూ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకట్రావు ఆధ్వర్యంలో రన్నింగ్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ షాట్ పుట్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. జిల్లా క్రీడా ఎంపికలకు అనుమతి ఇచ్చిన కలెక్టర్, జేసీ, ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

- రీ వాల్యుయేషన్ డేట్ సమీపిస్తున్నా కనిపించని మార్కులు!
- అయోమయంలో విద్యార్థులు
- వర్సిటీ అధికారుల నిర్లక్ష్యం

మార్కులెక్కడ.. ఆచార్య..!

ప్రజాశక్తి - గుంటూరు రూరల్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పీజీ పరీక్షల తీరు, పరీక్షా ఫలితాల విడుదలపై వర్సిటీ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల అక్టోబర్ 13వ తేదీన ఎంఎస్‌సి కెమిస్ట్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలను ప్రకటించినట్లుగా అధికారులు పత్రికాముఖంగా తెలిపారు. అక్టోబర్ 23న పున: మూల్యాంకనానికి చివరి తేదీగా పేర్కొన్నారు. అయితే బుధవారం అనగా అక్టోబర్ 22 వరకూ విద్యార్థుల మార్కులు వారికి తెలియడం లేదని అంటున్నారు. అధికారులు తెలియజేయక పోవడం, వర్సిటీ వెబ్సైట్లో పెట్టకపోవడంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఎవరు? ఉత్తీర్ణత కాని విద్యార్థులు ఎవరు? అసలు పాస్ అయ్యామా? ఫెయిల్ అయ్యామా? అనే విషయాలపై విద్యార్థులకు ఏమాత్రం అవగాహన లేకపోవడంతో మనోవేదనకు గురవుతున్నారు.507 మంది పరీక్షలు రాయగా 357 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారని వర్సిటీ అధికారులు అధికారికంగా 13 నే ప్రకటించారు.ఐనప్పటికీ నేటికీ విద్యార్థులకు ఆ ఫలితాలు అందకపోవడం సర్వత్ర చర్చనీయాంశం అవుతోంది. ఫొటో గ్రఫీ ఇన్ డిప్లమో, లా కళాశాలల వారి ఫలితాలు సైతం అధికారుల 3 ఫలితాలు ప్రకటించామని చెప్తున్నా తమకు ఎక్కడా కనపడటం లేదని అంటున్నారు.

వివాదాస్పదమవుతున్న అధికారుల తీరు

పరీక్ష ఫలితాల విడుదల లో ఇలా నిర్లక్ష్యముగా ఉండటం వర్సిటీ అధికారులకు కొత్తఏమీ కాదని గత 14 నెలలలో ఇప్పటికే పలు మార్లు ఇలా జరిగాయని విద్యార్థులు అంటున్నారు. పలు మార్లు వార్తలు ప్రచురితం కాగా ఆ వెంటనే ఫలితాలు విద్యార్థులకు అధికారులు తెలియజేయడం గమనార్హం.

ఎస్.ఆర్. శంకరన్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి- గుంటూరు

ఎస్ఆర్ శంకరన్ సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఎస్ఆర్‌శంకరన్ జయంతి వేడుకలను కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ముందుగా శంకరన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శంకరన్ ఉన్నత హోదాలో ఉన్నప్పటికీ ప్రజలతో కలిసి మెలిసి పనిచేశారని, ప్రజల అధికారిగా ప్రసిద్ధి చెందారని, ఆయన నిస్వార్థ సేవాభావం, అప్రతిహత సత్యనిష్ఠ వల్ల ప్రజల మన్ననలు పొందారన్నారు.ఎ. బానిసత్వ నిర్మూలన చట్టం అమలులో కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్‌లో శాంతిదూత అని కూడా పిలిచేవారని ఆమెపేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ అతిసాధారణ జీవనశైలి అవలంబించారని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా ప్రజాసేవలోనే కొనసాగిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన వ్యక్తిత్వం, సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, స్ఫూర్తిదాయకమని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఒ ఎన్ఎస్‌కె.ఖజావలి, సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కలెక్టర్, సిబ్బంది



విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్‌జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - గుంటూరు

ఇటీవల తమ కళాశాలలో కంఫైల్ ఐటి సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 14 మంది ఎమ్‌బిఎ విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ హోదాలో రూ.5 లక్షల నుండి రూ.6 లక్షల వార్షిక వేతన ప్యాకేజీ, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.15వేలు స్టైఫండ్ కంపెనీ అందిస్తుందన్నారు. ఎంబిఎ విద్యార్థులు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉంటారన్నారు. బుధవారం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఆధునిక వ్యాపార రంగం డిజిటల్ ఆధారిత మార్పులతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు లభిస్తాయని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి. శ్రీనివాసరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు ఉన్నారు.

అన్నపర్రు బీసీ హాస్టల్‌ను పరిశీలించిన జడ్జి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని అన్నపర్రు బీసీ బాలుర వసతి గఅహాన్ని బుధవారం రాత్రి బాపట్ల ఆరవ అదనపు జడ్జి శ్యాంబాబు పరిశీలించారు. గుంటూరు జిల్లా జడ్జ మరియు రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు వసతి గృహంలోని పరిస్థితులను పరిశీలించడానికి వారు వచ్చారు. ఇటీవల వసతి గఅహంలో జరిగిన ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు ఆసుపత్రి పాలైన విషయం గురించి అందుకు గల కారణాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను గుంటూరు జిల్లా జడ్జికు, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ వారికి వివరాలతో కూడిన నివేదికను అందిస్తామని తెలిపారు. వారి వెంట అడిషనల్ జడ్జ శ్యామల, పెదనందిపాడు ఎస్ఐ అద్దంకి మధు పవన్, ఎంపీడీవో స్వామి రెడ్డి, వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న శ్యాంబాబు

ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైఎస్ఆర్‌సిపికి చెందిన కొంత మంది ఎంపిటీసీలు ఆ పార్టీకి చెందిన ఎంపీపీ దాసరి అన్నమ్మపై వ్యతిరేకంగా బుధవారం ఆర్డీఓ శ్రీనివాసరావుకి ఏడుగురు సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఎంపీటీసీలు అందజేశారు. ప్రత్తిపాడు మండలంలోని ఎంపీటీసీలు మొత్తం 14 ఉండగా అందులో మూడు టీడీపీకి ఒక ఎంపీటీసీ, ఇండిపెండెంట్, వైఎస్ఆర్‌సిపి తరుపున 10 మంది గెలిచారు.అసలు విషయం ఏమిటి అంటే అప్పటి మంత్రి మేకతోటి సుచరిత ఎంపీపీ ఎన్నిక తర్వాత ఐదు సంవత్సరాలలో రెండున్నర సంవత్సరాలు దాసరి అన్నమ్మ, బుసి సువర్తమ్మ రెండున్నర సంవత్సరాలు అని ప్రమాణ స్వీకారం రోజున అగ్రిమెంట్ పై సంతకం పెట్టీ ప్రమాణ స్వీకారం చేయాలని సూచించారు దాసరి అన్నమ్మ తరుపు చెప్తున్నారు. రెండున్నర సంవత్సరం అయిపోయిన గాని దాసరి అన్నమ్మ పదవి నుండి దిగిపోవడం లేదని వారితో పలు మార్లు అడిగించినా ఫలితం లేదని సువర్తమ్మ తరుపున వారు చెప్తున్నారు. ఇదిలా జరుగుతుండగా ఎంపీపీకి వ్యతిరేక ఎంపీటీసీలు మరి కొంత మంది ఎంపీటీసీలని కలుపుకొని సమావేశాలను జరగకుండా అడ్డుకునానరు. నిధులు ఇవ్వడం లేదని ఒకసారి , అవినీతి జరిగిందని, ఒకసారి లెక్కలు చెప్పడం లేదని మరొక సారి అలా వారిని ఇబ్బంది పెడుతూ వచ్చారు. ఇదే క్రమం లో మాజీ మంత్రి మేకతోటి సుచరిత వద్ద , ప్రస్తుత ఇన్‌చార్జ్ బాలసాని కిరణ్ వద్ద పంచాయతీ జరిగింది. అప్పుడు ఎంపీపీ అన్నమ్మ నన్ను పలుమార్లు ఇబ్బందులకు గురి చేశారు నేను పదవి నుండి దిగలేను అని తేల్చి చెప్పారు. మరల జిల్లా పార్టీ నాయకులు అంబటి రాంబాబు, మోదుగుల వద్దకు వెళ్ళారు. అక్కడా అదే విషయం చెప్పడంతో వారు ఇక చేసేది లేక చట్టపరంగా తేల్చుకుంటాం అని వారిపై ముందు ఏడుగురు ఎంపీటీసీలు సంతకాలతో అవిశ్వాస తీర్మాన పత్రాన్ని ఆర్డీవోకి ఇచ్చారు. అయితే మండలంలో రెండు వర్గాలుగా ఉన్న వైసీపీ నాయకులు ఒకరిపై ఒకరు పంతం నెగ్గాలని ఎవరి అస్త్రాన్ని వారు ఉపయోగిస్తున్నారు. అధిష్టానం కూడా వారి పంచాయతీ తేల్చలేక చేతులు ఎత్తేసింది.

అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న నాయకులు